Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 10

ఆదివారం, అక్టోబరు 19, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## సోమవారం నుంచి తెరుచుకోనున్న రఫా క్రాసింగ్



కైరో: గాజాకు తిరిగి వచ్చే పాలస్తీనియన్ల కోసం సోమవారం నుంచి రఫా క్రాసింగ్ పాయింట్‌ను తెరిచి ఉంచుతామని పాలస్తీనా దౌత్య కార్యాలయం తెలిపింది. గాజాకు తిరిగి వెళ్లేందుకు తమ వద్ద పేర్లు నమోదు చేయించుకున్న పాలస్తీనియన్ల సంఖ్య భారీగా ఉందని శనివారం పేర్కొంది. అయితే, ఎందరనే విషయం స్పష్టం చేయలేదు. ఈ ప్రకటనపై ఇజ్రాయెల్ ప్రభుత్వం స్పందించలేదు. యుద్ధానికి ముందు ఇజ్రాయెల్ నియంత్రణలో లేని బయటి ప్రపంచానికి గాజాకు ఉన్న ఏకైక మార్గం ఈ క్రాసింగ్. గాజాను నియంత్రణ తీసుకున్న తర్వాత 2024 మే నుంచి ఇజ్రాయెల్ దీనిని మూసివేసింది. ఇలా ఉండగా, ఇజ్రాయెల్- హమాస్ మధ్య జరిగిన యుద్ధంలో మృతుల సంఖ్య 68 వేలు దాటిపోయిందని గాజా ఆరోగ్య విభాగం తెలిపింది.

# బంద్ సంపూర్ణం

## బీసీ జేఏసీ పిలుపునకు రాష్ట్రమంతటా మద్దతు

బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొన్న రాజకీయ పార్టీలు

మద్దతుగా ప్రజా సంఘాలు, కుల సంఘాలు

రోడ్డెక్కని బస్సులు...స్తంభించిన రవాణా వ్యవస్థ

ముందస్తుగా సెలవు ప్రకటించిన ప్రైవేటు విద్యా సంస్థలు

చాలాచోట్ల స్వచ్ఛందంగా బంద్ పాటించిన వ్యాపారులు

అన్ని పక్షాల మద్దతుతో ప్రశాంతంగా బంద్





హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ వెనుకబడిన తరగతుల ఐక్య కార్యాచరణ సమితి (బీసీ జేఏసీ) శనివారం నిర్వహించిన రాష్ట్ర బంద్ విజయవంతమైంది. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు ఈ బంద్‌లో పాల్గొనడంతో జనజీవనం స్తంభించింది. ఎక్కడా హింసాత్మక ఘటనలు లేకుండా బంద్ ప్రశాంతంగా ముగిసింది. ప్రైవేటు విద్యా సంస్థలు ముందస్తుగా సెలవు ప్రకటించగా... వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు ప్రకటించారు. తెల్లవారుజాము నుంచే బీసీ జేఏసీ నేతలు, పార్టీల నాయకులు బస్సు డిపోలు, బస్టాండ్‌ల ఎదుట బైఠాయించారు. అన్ని జిల్లాల్లోనూ నాయకులు బంద్ విజయవంతానికి సహకరించారు. దీంతో ఆర్టీసీ బస్సులు రోడ్డెక్కలేదు. ఎంజీబీఎస్, జేబీఎస్‌తోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లోని బస్‌డిపోల వద్ద నిరసన కార్యక్రమాలతో బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. ప్రభుత్వ విద్యాసంస్థలు కొనసాగినప్పటికీ... బస్సులు లేకపోవడంతో విద్యార్థులు హాజరు కాలేదు. మరోవైపు జేఏసీ నేతలు

(మిగతా 2వ పేజీలో)



## మద్యం దుకాణాలకు దరఖాస్తుల వెల్లువ

హైదరాబాద్: ఏ4 మద్యం దు కాణాల కోసం ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తుదారులు శనివారం బారులుతీరారు. ముఖ్యంగా ఏపికి చెందిన మహిళలు దరఖాస్తు చే సుకోవడానికి వచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన (సోన్ డి కులానికి) చెందిన ఓ మహిళ ఏకంగా 150 మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోగా, ఇందుకోసం ఆమె రూ.4కోట్ల 50లక్షలు చెల్లించింది. ఎపికి చెందిన (సోన్ డి కులానికి) మహిళ లు ఈ దరఖాస్తుల్లో ఉత్సాహంగా

(మిగతా 2వ పేజీలో)




# ఉద్యోగులే మా వ్యవస్థ

'కొలువుల పండుగ'లో సీఎం రేవంత్

కలుషితాహారం,

రోడ్డు ప్రమాదాలపై విపక్షాలది రాద్ధాంతం..

ప్రజల చావు కోరుకుని రాజకీయాలు చేస్తున్నాయి

యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాల అందజేత

హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీ నేతలు పైశాచికానందంలో మునిగితేలుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. కలుషితాహారం, రోడ్డు ప్రమాదాలు, ఇతర ఘటనలు జరిగిన వెంటనే అక్కడ వాలిపోయి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అలాంటి ఘటనలు జరగకుండా అధికారయంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అధికారులు, ఉద్యోగుల కృషి వల్లే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని అన్నారు. శనివారం శిల్పకలావేదికలో జరిగిన కొలువుల పండుగ కార్యక్రమానికి సీఎం రేవంత్ ముఖ్య అథితిగా హాజరై గ్రూప్%-%2 ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా సీఎం కొత్తగా ఉద్యోగాలు పొందినవారిని ఉద్దేశించి మాట్లాడారు.

### నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నిండాలి

అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు నిరుద్యోగుల గురించి ఆలోచించలేదని

(మిగతా 2వ పేజీలో)



## బంద్‌తో ప్రధానికి కనువిప్పు కలగాలి

::: మహేశ్‌కుమార్ గౌడ్

హైదరాబాద్: బిసి రిజర్వేషన్ల విషయంలో ఇదే చిత్తశుద్ధితో కేంద్రం వరకు వెళ్దామని తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను అన్ని పార్టీలు అంగీకరించాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం బిసి ఐకాస నిర్వహించిన ధర్నాలో మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన

(మిగతా 2వ పేజీలో)

## పాక్ దాడిలో ముగ్గురు క్రికెటర్లు మృతి






## తెలంగాణ ఉద్యమం తరహాలో మరో ఉద్యమం: కవిత

బీసీ బంద్‌లో పాల్గొన్న కవిత తనయుడు ఆదిత్య



## బిజెపి, కాంగ్రెస్ పార్టీలు మద్దతు ఇచ్చాక బిసి రిజర్వేషన్ల పెంపు ఆపే వారు ఎవరు..?:హరీష్ రావు

బిసి రిజర్వేషన్ల పెంపుపై ఢిల్లీలో కొట్లాడాల్సిన రెండు జాతీయ పార్టీలు బిసిలను మభ్యపెడుతూ గల్లీలో డ్రామాలు చేస్తున్నాయని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు విమర్శించారు. ఆ రెండు పార్టీలు బిసిలను అవమానిస్తున్నాయని అన్నారు. బిసి రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్, బిజెపి పార్టీలు డ్రామాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ మేరకు శనివారం ఎక్స్ వేదికగా రెండు పార్టీలపై విరుచుకుపడ్డారు. బిజెపి కేంద్రంలో అధికారంలో ఉంది... కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉంది.. ఈ రెండు పార్టీలు మద్దతు ఇచ్చాక, బిసి రిజర్వేషన్ల పెంపు ఆపే వారు ఎవరు..? అని ప్రశ్నించారు.. పార్లమెంట్‌లో బిజెపికి 240 మంది ఎంపిలు, కాంగ్రెస్‌కు 99 ఎంపిల బలం ఉందని, రిజర్వేషన్ల బిల్లు అడ్డుకునేది ఎవరు..? అని అడిగారు. ఆరుసార్లు జనాభా లెక్కింపు చేసిన కాంగ్రెస్ పార్టీ ఏనాడూ బిసి గణన చేయలేదని, బిజెపి అయితే ఏకంగా జన గణనను నాలుగేళ్లుగా వాయిదా వేస్తూ వస్తున్నదని పేర్కొన్నారు. గడిచిన 35 ఏళ్లల్లో ఈ దేశాన్ని కాంగ్రెస్ 15 ఏళ్లు, బిజెపి 17 ఏళ్లు పాలిస్తే ఏనాడు ఈ రెండు పార్టీలకు బిసిలు గుర్తుకు రాలేదని విమర్శించారు. కానీ, ఇప్పుడు

(మిగతా 2వ పేజీలో)



# నిండు గర్భిణి దారుణ హత్య

## గొడ్డలితో నరికి చంపిన భర్త కుటుంబ సభ్యులు

## కులాంతర వివాహం చేసుకున్నారనే కక్షతో..

దహెగాం అక్టోబరు 18 : తమ ఇంటి వ్యక్తిని కులాంతర వివాహం చేసుకున్న యువతిపై కక్ష పెంచుకున్న కుటుంబం.. దాడికి పాల్పడింది. నిండు గర్భిణి అనే కనికరం కూడా చూపకుండా గొడ్డలితో నరికి చంపింది. ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం గెర్రె గ్రామంలో శనివారం ఈ ఘటన చోటు చేసుకుంది. గెర్రెకు చెందిన శివార్ల సత్తయ్యకు ఇద్దరు కొడుకులు. పెద్ద కొడుకు కుమార్‌కు గతంలోనే వివాహమైంది. చిన్న కొడుకు శేఖర్ వారి ఇంటి ఎదురుగా ఉండే శ్రావణి (21)ని గత ఏడాది కులాంతర వివాహం చేసుకున్నాడు. శేఖర్ బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాగా, శ్రావణిది ఎస్టీ సామాజిక వర్గం. ఈ పెళ్లిని శేఖర్ తల్లిదండ్రులు అంగీకరించలేదు. దీంతో తీవ్ర స్థాయిలో గొడవలు జరిగాయి. ప్రేమ వివాహం చేసుకున్నప్పటి నుంచి శేఖర్ అత్తగారి ఇంట్లోనే ఉంటున్నాడు. అప్పటి నుంచి ఆ కుటుంబంపై

(మిగతా 2వ పేజీలో)



## పాక్‌లో ప్రతి అంగుళం 'బ్రహ్మోస్' పరిధిలోనే..

'సిందూర్' ఒక ట్రైలర్ మాత్రమే: రాజ్‌నాథ్ వ్యాఖ్య

భారత్ వైపు కన్నెత్తి చూడొద్దని పాకిస్తాన్‌కు పరోక్షంగా హెచ్చరిక

లక్నోలో తయారైన మొదటి బ్యాచ్ బ్రహ్మోస్ క్షిపణులు సైన్యానికి అప్పగింత

# మద్యం దుకాణాలకు దరఖాస్తుల వెల్లువ

పాల్గొన్నారు. వారు ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తమ కులానికి ఏపిలో రిజర్వేషన్ ఉందని, తెలంగాణలో కూడా (సోన్ డి కులానికి) రిజర్వేషన్‌లు కల్పించాలని వారు డిమాండ్ చేశా రు. అందులో భాగంగా తాము కూడా తెలంగాణ లో ఏ4 మద్యం షాపులను ఏర్పాటు చేయడానికి ఈ దరఖాస్తులను దాఖలు చేశామని వారు తెలిపారు. అయితే, వారు డిమాండ్ చేసినట్టుగా ఏపికి చెందిన ఆ కులానికి ఇక్కడ రిజర్వేషన్‌లు వర్తించవని ఎక్సైజ్ అధికారులు పేర్కొన్నారు. తెలంగాణకు చెందిన గౌడ్, ఎస్టీ, ఎస్సీలకే ఏ4 మద్యం షాపుల్లో రిజర్వేషన్‌లు వర్తిస్తాయని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. శనివారం ఒక్కరోజే సుమారుగా 30వేల దరఖాస్తులు! రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు శనివారం వరకు 80 వేల దరఖాస్తులు వచ్చాయి. శనివారం ఒక్కరోజే సుమారుగా 30వేల దరఖాస్తులు వచ్చినట్టుగా ఆబ్కారీ శాఖ అధికారులు తెలిపారు. లాటరీ పద్ధతిలో లైసెన్సులు కేటాయించేందుకు ఆబ్కారీ శాఖ సెప్టెంబర్ 25వ తేదీన నోటిఫికేషన్ జారీ చేయగా శుక్రవారం వరకు మందకొడిగా దరఖాస్తుల పర్వం కొనసాగింది. శుక్రవారం ఒక్క రోజే 25 వేల దరఖాస్తులు రాగా, శుక్రవారం సాయంత్రం వరకు 50వేల దరఖాస్తులు ఆబ్కారీ శాఖకు వచ్చాయి. శుక్రవారం వరకు 50 వేల దరఖాస్తులు రాగా శనివారం మరో 30 వేల పైచిలుకు దరఖాస్తులు వచ్చాయి. %ూశ్రీంశీ =ఝుఽ% - తల్లిదండ్రుల బాగోగుల కోసం ప్రత్యేక చట్టం ఒక్కో దరఖాస్తుకు రూ.3 లక్షల చొప్పున నాన్ రిఫండెబుల్ ఫీజును ఎక్సైజ్ శాఖ వసూలు చేస్తోంది. శనివారం నాటికి 80 వేల దరఖాస్తులు రాగా, ప్రభుత్వానికి రూ.2,400 కోట్ల ఆదాయం సమకూరింది. రాష్ట్రంలో మొత్తం 2,620 మద్యం దుకాణాలకు ఈ దరఖాస్తుల స్వీకరణ జరుగుతోంది. ఈనెల 23న మద్యం దుకాణాలకు డ్రా తీయను న్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన మద్యం టెండర్లకు లక్షా 32 వేల దరఖాస్తులు రాగా వాటి ద్వారా 2,645 కోట్ల ఆదాయం ఎక్సైజ్ శాఖకు వచ్చింది. 2023లో అసెంబ్లీ, 2024లో పార్లమెంట్ ఎన్నికలు ఉండటంతో అప్పట్లో భారీగా దరఖాస్తులు వచ్చాయని ఆబ్కారీ శాఖ అధికారులు తెలిపారు. %ూశ్రీంశీ =ఝుఽ% - బిసి బంద్ సంపూర్ణం %ూఽజవతీఅంవఎవత్% హైదరాబాద్‌లో ఓ మద్యం దుకాణానికి ఒకటే దరఖాస్తు ఇదిలా ఉండగా హైదరాబాద్‌లోని ఒక మద్యం దుకాణానికి కేవలం ఒకే ఒక్క దరఖాస్తు వచ్చినట్టుగా తెలిసింది. రిజర్వ్‌డ్ దుకాణాలకు గతంతో పోల్చితే దరఖాస్తులు తగ్గినట్టుగా సమాచారం. వ్యాపారులు సిండికేట్లుగా మారి తక్కువగా దరఖాస్తులు వేశారన్న ఆరోపణలు పలు జిల్లాలో చోటుచేసుకున్నాయి. దరఖాస్తుల ఫీజు ఎక్కువగా ఉండడంతో మద్యం వ్యాపారులు ఈసారి ఆచితూచి వ్యవహరిస్తున్నట్టుగా తెలిసింది. సిండికేట్‌లుగా మారి దరఖాస్తులను తక్కువగా వేసినట్టుగా తెలిసింది.

# పాక్ దాడిలో ముగ్గురు క్రికెటర్లు మృతి

ఇస్లామాబాద్ : పాకిస్థాన్ మరోమారు అఫ్గానిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై శనివారం వైమానిక దాడులకు దిగింది. ఈ భీకర దాడులలో పలువురు ఉగ్రవాదులు, పౌరులు మృతి చెందారు. వీరిలో ముగ్గురు యువ క్రికెటర్లు కూ డా ఉన్నారని ది డాన్ పత్రిక తెలిపింది. ఇప్పుడు పాక్, అఫ్గాన్ సేనల మధ్య డోలాయమాన స్థితిలో ఉన్న కాల్పుల విరమణ ఇప్పటి ఈ దాడుల ఘటనతో చతికిలపడింది. పైగా దోహాలో జరగాల్సిన ఇరుపక్షాల శాంతి చర్చలపై నీలినీడలు పర్చుకున్నాయి. తహరీక్ ఎ తాలిబన్ పాకిస్థాన్ (టిటిపి) బహదూర్ వర్గం పాక్ అఫ్గాన్ సరిహద్దుల్లో ప్రా బల్యం చాటుకునేందుకు యత్నించడంతో ఇరుపక్షాల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఒక్కరోజు క్రితమే నార్త్ వజరిస్థాన్‌లోని పాక్ సైనిక కేంద్రంపై ఉగ్రవాదులు కాల్పులు, బాంబుల దాడికి దిగారు. %ూశ్రీంశీ =ఝుఽ% - వైభవంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారికి పవిత్ర సమర్పణ %ూఽజవతీఅంవఎవత్% తాలిబన్ల ఉగ్రసంస్థ దాడికి ప్రతీకారంగా పాక్ సేనలు శనివారం అఫ్గాన్ మారుమూ ల ప్రాంతంలోని ఉర్గన్, బర్మాల్ జిల్లాల్లోని పలు ప్రాంతాలపై వైమానిక దా డులకు దిగాయి. అక్కడ ఉగ్రవాద స్థావరాలను లక్షాలుగా ఎంచుకున్నాయి. ఈ దాడులలో క్రికెటర్లు మృతి చెందారని పత్రిక తెలిపింది. క్రికెటర్ల మృతిని అఫ్గాన్‌స్థాన్ క్రికెట్ బోర్డు నిర్ధారించింది. ముగ్గురు యువ ఆటగాళ్లు కబీర్, సిబ్గహతుల్లా, హరూన్‌లు చనిపోయారని ఈ క్రికెట్ బోర్డు తమ ప్రకటనలో తెలిపింది. క్రికెటర్ల మృతికి నిరసనగా తాము మూడు దేశాల టి 201 సీరిస్ క్రికెట్ పోటీని బహిష్కరిస్తున్నట్లు అఫ్గాన్ క్రికెట్ బోర్డు తెలిపింది. ఈ పోటీలో పాక్ క్రికెట్ జట్టు ప్రధాన పక్షంగా ఉంది నవంబర్ చివరిలో ఈ క్రికెట్ జరగాల్సి ఉంది. జరిగ. ఇప్పటి దాడులతో దోహాలో జరిగే శాంతిచర్చలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని , యధావిధిగా జరుగుతాయని పాక్ తరఫున విదేశాంగ మంత్రి ఖవాజా ఆసిఫ్, తాబిబన్లతో చర్చలు జరుపుతారని ప్రకటన వెలువడింది.

# నిండు గర్భిణి దారుణ హత్య

సత్తయ్య కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలో శనివారం శేఖర్‌తోపాటు శ్రావణి తల్లిదండ్రులు వంట చెరుకు కోసం సమీప అటవీ ప్రాంతానికి వెళ్లారు. ఇంట్లో శ్రావణి మాత్రమే ఉండడాన్ని గమనించిన సత్తయ్య, అతడి పెద్దకుమారుడు కుమార్, పెద్ద కోడలు కవిత.. శ్రావణిపై దాడికి పాల్పడ్డారు. 9 నెలల గర్భిణి అయిన శ్రావణిపై కత్తి, గొడ్డలితో విచక్షణా రహితంగా దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందింది. శ్రావణి కేకలు విని ఇరుగుపొరుగు వారు కుటుంబ సభ్యులతోపాటు పోలీసులకు సమాచారం అందించారు. శ్రావణి తండ్రి తలండి చెన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.






# బంద్ సంపూర్ణం



వాణిజ్య సముదాయాలు, వ్యాపార సంస్థల వద్దకు వెళ్లి బంద్ పాటించాలని కోరుతూ వాటి కార్యకలాపాలను అడ్డుకున్నారు. ప్రధాన రహదారులు, చౌరస్తాల వద్ద ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించి నిరసన తెలిపారు. జనాభా ప్రాతి పదికన బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను షెడ్యూల్ 9లో చేర్చాలని నినదించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత అన్ని పక్షాల మద్దతుతో సంపూర్ణ బంద్ జరగడం ఇదే తొలిసారి. అధికార, ప్రతిపక్షాలు అనే తేడా లేకుండా అన్ని పార్టీలు ఈ బంద్‌లో పాల్గొనడం గమనార్హం. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ ఎదుట నిరసన కార్యక్రమంలో జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, వందలాది బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. గంగిరెద్దుల విన్యాసాలు, బీసీ ఉద్యమ గీతాలతో ఆటపాటలు, ధూమ్‌ధామ్ నిర్వహించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాడతామని పలువురు మంత్రులు నినదించారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేశ్ గౌడ్‌తోపాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, వాకిటి శ్రీహరి, ఎంపీ అనిల్‌కుమార్, సాట్స్ చైర్మన్ శివసేనరెడ్డి పాల్గొన్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెడితే అన్ని పార్టీలు మద్దతు పలికాయని తెలిపారు. కానీ, బీజేపీ ఇక్కడ రాష్ట్రంలో బీసీలకు మద్దతు అంటూ కేంద్రంలో మాత్రం వ్యతిరేకంగా పనిచేస్తోందని విమర్శించారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్లను అడ్డుకుంటోందని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. ఆయన రంగారెడ్డి జిల్లా ఆమనగల్లులో నిర్వహించిన బంద్‌లో పాల్గొన్నారు. మంత్రి కొండా సురేఖ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌తో కలిసి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ముందు బంద్‌లో పాల్గొన్నారు. ఆమె రిజర్వేషన్లపై అసెంబ్లీ ఆమోదించిన బిల్లును తొక్కిపెట్టిన బీజేపీకి జిజిబీసీల పాపం తగులుతుందన్నారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌యాదవ్, ముఠాగోపాల్, గంగుల కమలాకర్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు బంద్‌లో పాల్గొన్నారు. పార్లమెంట్‌లో బిల్లు పెట్టి షెడ్యూల్ 9లో చేరిస్తేనే చట్టబద్ధత వస్తుందని తెలిసీ కూడా జీవో తీసుకుని ఎన్నిలకు వెళ్లేలా నోటిఫికేషన్ ఇచ్చి, న్యాయస్థానాలు కొట్టేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని విమర్శించారు. సికింద్రాబాద్‌లో నిర్వహించిన బీసీ బంద్‌లో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని మద్దతు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రపు కమిషన్లు వేసి ప్రజలను తప్పుదోవ పట్టించిందని విమర్శించారు. దిల్‌సుఖ్‌నగర్ డిపో వద్ద జరిగిన నిరసన కార్యక్రమం స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. బస్సులు రోడ్డెక్కకుండా అడ్డుకునేందుకు బీసీ జేఏసీ నేతలు యత్నించగా పోలీసులు వారిని నిలువరించేందుకు చేసిన చర్యలతో తోపులాట చోటుచేసుకుంది. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిరన్వహించిన మానవహారంలో కల్వకుంట్ల కవితతోపాటు ఆమె కుమారుడు పాల్గొన్నారు. బంద్‌కు మద్దతుగా వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. నారాయణగూడ నుంచి కోఠి వరకు జరిగిన ర్యాలీలో సీపీఐ జాతీయ నాయకుడు కె.నారాయణ, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు కె.గోవర్ధన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్, న్యూ డెమోక్రసీ అధికారప్రతినిధి జేవీ చలపతిరావు, పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ పి.సంధ్య, పీడీఎస్‌యూ నాయకులు మహేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఎల్బీనగర్ చౌరస్తాలో బీసీ ఇంటెలెక్చువల్ ఫోరమ్ ఆధ్వర్యంలో జరిగిన నిరసనలో జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య, టి.చిరంజీవులు పాల్గొన్నారు.

### బంద్ విజయవంతం: ఆర్.కృష్ణయ్య

హిమాయత్‌నగర్: రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు, గ్రామాల్లో బీసీ జేఏసీ తలపెట్టిన బంద్ విజయవంతమైందని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య వెల్లడించారు. ఈ బంద్‌కు అన్ని పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతిచ్చాయని, వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో మీడియా సమావేశంలో బీసీ జేఏసీ వైస్ చైర్మన్ విజీఆర్ నారగోని, కో%-%చైర్మన్ దాసు సురేశ్, కో%-%ఆర్డినేటర్ గుజ్జ కృష్ణతో కలిసి ఆయన మాట్లాడారు. స్కూళ్లు, కళాశాలలు, ఆర్టీసీ ఉద్యోగులు, 135 కులసంఘాలు, ప్రతి ఒక్కరూ బీసీ బంద్‌లో పాల్గొన్నారని పేర్కొన్నారు. బీసీల ఆకాంక్షల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగిరావాలన్నారు. 76 ఏళ్ల నుంచి బీసీలకు మోసం జరుగుతూనే ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమం లాగా, సాగర హారం, మిలియన్ మార్చ్ లాంటి కార్యక్రమాలు చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. చట్ట సభల్లో తమ రిజర్వేషన్లు సాధించే వరకు తెగించి పోరాడుతాం అని స్పష్టం చేశారు.

# ఉద్యోగులే మా వ్యవస్థ

సీఎం విమర్శించారు. 'వాళ్ల (గత పాలకులు) కుటుంబంలో ఖాళీగా ఉన్నవారికి ఉద్యోగాలు (పదవులు) ఇచ్చారు. కరీంనగర్ ఎంపీగా ఓడిన వ్యక్తికి రెండు నెలల్లో, నిజామాబాద్ ఎంపీగా ఓడిన బిడ్డకు రోజుల వ్యవధిలోనే కొలువులు ఇచ్చారు. కానీ, రాష్ట్ర సాధనలో పాలుపంచుకున్న వాళ్లను నిలువునా ముంచారు. మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉద్యోగాల భర్తీని వేగవంతం చేశాం. ఏడాదిలోపే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం. గ్రూప్స్ ఉద్యోగాలను కూడా అవరోహణ క్రమంలో భర్తీ చేస్తున్నాం. మొన్న గ్రూప్-1, ఈరోజు గ్రూప్%-%2, త్వరలో గ్రూప్%-%3.. ఇలా భర్తీ చేస్తున్నాం. ఉద్యోగాలు సాధించిన వారిని తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములను చేస్తున్నాం. నిరుద్యోగుల జీవితాల్లో చీకటి రోజులు పోయి వెలుగు నిండాలి. ఉద్యోగాల భర్తీని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ నేతలు కేసులు వేసి అక్రమ సంపాదనతో ఏర్పాటు చేసుకున్న సోషల్ మీడియా వ్యవస్థతో మాపై బురద జల్లే ప్రయత్నం చేశారు. అలాంటి వ్యవస్థ మాకు లేదు.. మీరే మా వ్యవస్థ. ఈ రోజు నుంచి మీరు ఆఫీసర్లు. మీ బాధ్యతలను సమర్థంగా నిర్వహించి రైజింగ్ తెలంగాణ%-%2047 విజన్‌కు అనుగుణంగా పనిచేయాలి. అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను ఆదర్శంగా నిలపాలి. రక్తాన్ని చెమటగా మార్చి మిమ్మల్ని ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను మరిచిపోవద్దు. వారిపట్ల నిర్లక్ష్యం వహిస్తే మీ నెలవారీ జీతం నుంచి 10 నుంచి 15 శాతం కోతపెట్టి ఒకటోతేదీన వారి ఖాతాల్లో జమచేస్తాం. గత పాలకులు దోపిడీ చేసిన సొమ్మును పంచుకోవడంలో లొల్లి జరుగుతోంది. ఆ విషయాన్ని వారి కుటుంబ సభ్యులే చెబుతున్నారు. రాష్ట్రంలో మళ్లీ సెంటిమెంట్‌ను రాజేసి అధికారంలోకి వచ్చేందుకు కుట్ర చేస్తున్నారు. అలాంటి వారిపట్ల అధికారులంతా జాగ్రత్తగ ఉండాలి. ప్రమాదాలు, ఫుడ్ పాయిజన్‌తో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా జాగ్రత్తగా ఉండాలి'అని సీఎం సూచించారు.



### మానవ వనరులను ఖాళీగా ఉండనీయం: భట్టి

రాష్ట్రంలోని మానవ వనరులను వృధాగా ఉంచలేమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బడికన్నా వెళ్లాలి... లేదా ఉద్యోగమన్నా చేయాలి అని స్పష్టం చేశారు. ప్రతి పౌరుడు బడికి రావాలని, వచ్చిన ప్రతిబిడ్డ ఇంగ్లిష్ మీడియంలో చదువుకుని నైపుణ్యాలు పొందాలని అన్నారు. ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 ఎకరాల్లో రూ.200 కోట్లతో ఒక యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మిస్తున్నామని చెప్పారు. ఒకే రోజు 783 మందికి గ్రూప్%-% 2 నియామక పత్రాలు అందించడం రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ విషయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల్, వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్‌రెడ్డి, అద్దంకి దయాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పాక్‌లో ప్రతి అంగుళం 'బ్రహ్మోస్' పరిధిలోనే..

## 'సిందూర్' ఒక ట్రైలర్ మాత్రమే: రాజ్‌నాథ్ వ్యాఖ్య

## భారత్ వైపు కన్నెత్తి చూడొద్దని పాకిస్తాన్‌కు పరోక్షంగా హెచ్చరిక

## లక్నోలో తయారైన మొదటి బ్యాచ్ బ్రహ్మోస్ క్షిపణులు సైన్యానికి అప్పగింత

లక్నో: రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్తాన్‌ను గట్టిగా హెచ్చరించారు. పాకిస్తాన్‌లో ప్రతి అంగుళం బ్రహ్మోస్ క్షిపణి పరిధిలోనే ఉందని స్పష్టంచేశారు. ఆపరేషన్ సిందూర్ కేవలం ఒక ట్రైలర్ మాత్రమేనని అన్నారు. భారత్‌పై మరోసారి కయ్యానికి కాలుదువ్వితే అసలు సినిమా చూపించక తప్పదని పరోక్షంగా తేల్చిచెప్పారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో బ్రహ్మోస్ క్షిపణుల శక్తిసామర్థ్యాలు ఏమిటో ప్రపంచం చూసిందన్నారు. యుద్ధంలో భారత్ విజయం సాధించడం యాదృచ్ఛికం కాదని, అదొక అలవాటుగా మారిందని వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌లో తయారైన మొదటి బ్యాచ్ బ్రహ్మోస్ క్షిపణులను రాజ్‌నాథ్ సింగ్ శనివారం సైన్యానికి అప్పగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నానాటికీ బలీయమైన స్వదేశీ శక్తిగా ఎదుగుతున్న భారత్‌కు ఈ క్షిపణులు ఒక ప్రతీక అని అభివర్ణించారు. బ్రహ్మోస్ అంటే కేవలం మిస్సైల్ కాదని, భారతదేశ వ్యూహాత్మక విశ్వాసానికి ఆధారమని చెప్పారు. త్రివిధ దళాలకు ఇదొక మూలస్తంభంగా మారిందన్నారు. "ఆపరేషన్ సిందూర్‌లో జరిగినదంతా ట్రైలర్ మాత్రమే. ఒక కొత్త పాకిస్తాన్‌ను భారత్ సృష్టించగలదని పాకిస్తాన్‌కు తెలిసొచ్చింది. కానీ, 'సమయం వచ్చినప్పుడు'.. ఇంతకంటే ఎక్కువ చెప్పాల్సిన అవసరం లేదు. మీరంతా తెలివైనవాళ్లని నాకు తెలుసు. చెప్పకుండానే అర్థం చేసుకోగలరు" అని రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు.

## తెలంగాణ ఉద్యమం తరహాలో మరో ఉద్యమం: కవిత

హైదరాబాద్: దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్.. బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీ.. బంద్‌కు మద్దతు తెలపడం చూస్తుంటే హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్లుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు రాజీనామ చేసి రాజకీయ సంక్షోభం సృష్టిస్తేనే బీసీల రిజర్వేషన్ల పెంపు సాధ్యమవుతుందన్నారు. బీసీ జేఏసీ పిలుపునిచ్చిన బంద్‌కు మద్దతు ప్రకటించిన కవిత.. జాగృతి, యూపీఎఫ్ నాయకులతో కలిసి ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిజంగా బీసీ రిజర్వేషన్ల పై బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ బీజేపీ ఎంపీలు మోదీ కాళ్లు పట్టుకునైనా రిజర్వేషన్లు సాధించాలని డిమాండ్ చేశారు. 8 మంది బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ బిల్లు నడుచుకుంటూ వస్తదని, ఈ విషయంలో బీజేపీ ఎంపీలు నిర్లక్ష్యం వహిస్తే, వారి ఇళ్లను దిగ్బంధిస్తామని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ ఉద్యమం తరహాలో మరో ఉద్యమం చేపడతామని కవిత అన్నారు. కాగా, కేసీఆర్ మరో రాజకీయ వారసత్వం రాష్ట్ర రాజకీయాల్లోకి రంగప్రవేశం చేసింది. తాజాగా బీసీ బంద్‌లో కవితతో పాటు ఆమె పెద్ద కుమారుడు ఆదిత్య(21) పాల్గొన్నారు. ప్లకార్డు చేతపట్టి నినాదాలు చేశారు. ఇటీవలే అమెరికాలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న ఆదిత్యకు రాజకీయాలంటే తల్లికిమాదిరిగానే ఆసక్తి. బీసీల కోసం తనతల్లి చేస్తున్న ఉద్యమాలకు ప్రతి ఒక్కరూ మద్దతివ్వాల్సిన అవసరముందని ఆయన అన్నారు.

## బిజెపి, కాంగ్రెస్ పార్టీలు మద్దతు ఇచ్చాక

# బిసి రిజర్వేషన్ల పెంపు ఆపే వారు ఎవరు..?:హరీష్

రెండు జాతీయ పార్టీలు బిసిలపై కపట ప్రేమ నటిస్తున్నాయని ఆరోపించారు. కేంద్రంలో బిసి మంత్రిత్వ శాఖ ఉండాలని 2005లోనే కోరిన ఏకైక నేత కెసిఆర్ అని, రిజర్వేషన్లు పెంచాలని రెండుసార్లు అసెంబ్లీలో తీర్మానం చేసి పంపారని, స్వయంగా ప్రధానిని కలిసి విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. అయినా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చలనం రాలేదని, ఇప్పటికీ రిజర్వేషన్లు పెంచలేదు... బిసి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయలేదని అన్నారు. 'జితానీ ఆబాదీ ఉత్నా హక్' అని నినదించే రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ప్రైవేట్ మెంబర్ బిల్లు ఎందుకు పెట్టడం లేదు..? అని ప్రశ్నించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి గానీ, బండి సంజయ్ గానీ, ఎనిమిది మంది బిజెపి ఎంపిలు గానీ ఎందుకు కేంద్రంపై ఒత్తిడి తేవడం లేదని అడిగారు.

# బంద్‌తో ప్రధానికి కనువిప్పు కలగాలి

మాట్లాడుతూ.. బిసి సంఘాల బంద్‌కు అన్ని వర్గాల నుంచి మద్ధతు లభిస్తుందని అన్నారు. ఈ బంద్‌కు ఇతర పార్టీల మద్ధత ఽను స్వాగతిస్తున్నామని తెలిపారు. బిసి రిజర్వేషన్లను తమిళ నాడులో అడ్డుకోనప్పుడు తెలంగాణలో అడ్డుకోవడం న్యాయ మా? అని ప్రశ్నించారు. బిసి రిజర్వేషన్ల అంశం కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని ప్రజలకు తెలుసని అన్నారు. కేంద్రం తలుచుకుంటే ఒక్కరోజులో చట్టరూపం దాల్చుతుందని పేర్కొ న్నారు. సంపూర్ణ బంద్ వల్ల ప్రధానికి కనువిప్పు కలుగుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా బిసి రిజర్వేషన్ల అంశాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

## టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



కూకట్‌పల్లి, అక్టోబర్ 18(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని, ఈ విషయంలో వెనక్కి తగ్గేదే లేదని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. శనివారం బీసీ సంఘాలు నిర్వహించిన బందుకు కాంగ్రెస్ పార్టీ అధికారంగా మద్దతు తెలిసింది. ఈ మేరకు కూకట్ పల్లి నియోజకవర్గంలో రమేష్ ఆధ్వర్యంలో మూసాపేట్ లోని మున్సిపల్ కార్యాలయం నుంచి కూకట్ పల్లి వై జంక్షన్ వరకు పార్టీ కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి బీసీ సంఘాలు వర్ధిల్లాలి బీసీల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీల సైతం పాల్గొని పూర్తి మద్దతు పలికాయి. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ టిఆర్ఎస్, బిజెపి పార్టీలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయని ఆయన ధ్వజమెత్తారు. కేంద్రం తలుచుకుంటే ఈ విషయంలో ఐదు నిమిషాల్లో బిల్లు పాస్ చేయవచ్చని కానీ ఉద్దేశపూర్వకంగానే బిల్లును పక్కన పెట్టిందన్నారు. రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికలకు వెళుతుందన్నారు. ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి సందేహం ఉండాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## బంద్‌కు పిలుపునిచ్చిన బీసీ సంఘాల నాయకులకు మద్దతుగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కలిసి సంపూర్ణ మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 18(వాయిస్ టుడే): హైదరాబాద్ నగరంలో గౌలిగూడ బస్ స్టాప్ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి అలాగే అంబర్పేట్ లోని అంబేత్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బీసీ సంఘాలు రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చిన సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, బీసీ జాతీయ నాయకుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కలిసి లికుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శాంతియుతంగా చేపట్టిన రాష్ట్ర బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు..

అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించి రాష్ట్ర బంద్ ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. దేశంలో బీసీ వర్గాలకు 42% రిజర్వేషన్ కల్పించాలనే ఏఐసీసీ ప్రియతమ నేత రాహుల్ గాంధీ దృఢసంకల్పంతో మనం అందరం ముందుకెళ్లాలని సూచించారు. భారతదేశంలో మెట్టమొదటి సరిగా కులగణన చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తుశారు. తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన 42% జీవో రాష్ట్ర గవర్నర్ వద్ద పెండింగ్ పెట్టి బీసీ రిజర్వేషన్ బిజెపి ప్రభుత్వం అడ్డుపడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ అమలుకు కొరకు బీసీ సంఘాలు చేపట్టిన రాష్ట్ర బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపిందాన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు,ఎంఆర్పిఎస్ నాయకులు, సిపిఎం నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ం




## 42% రిజర్వేషన్ అమలు చేయాలని రామంతపూర్‌లో బీసీ సంఘాల ధర్నా

### – ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– బీసీలకు కేటాయించిన 42% రిజర్వేషన్ అమలు చేయాలని రామంతపూర్ డివిజన్ లోని బీసీ సంఘాలు రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద వైఖరిని నిరసిస్తూ రామంతపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నుండి పాదయాత్రగా టీవీ స్టూడియో నుండి పలు బీసీ సంఘాలు పెద్ద ఎత్తున పబ్లిక్ స్కూల్ దగ్గరికి చేరుకొని ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు పాల్గొని బీసీ సంఘాలకు కేటాయించిన 42% రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని వారి యొక్క నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో పలు బీసీ సంఘాలు, కుల సంఘాలు, కాలనీ సంఘాలు, రామంతపూర్ డివిజన్, హబ్సిగూడ డివిజన్ బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలిపారు.

## పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీలో మంచి గుర్తింపు ఉంటుంది: భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– యాదగిరిగుట్ట డిసిసి అధ్యక్షుడి ఎన్నికల అబ్జర్వ్ ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ ఒడిషా రాష్ట్ర మాజీ మంత్రి శరత్ రౌత్ తో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐల్లయ్య తో కలిసి చర్చించారు. ఇందులో భాగంగా కార్యకర్తలు సీనియర్ నాయకులు అందరి అభిప్రాయం తిసుకొని,పార్టీ కొసం కష్టపడి పార్టీ నీ మరింత బలోపేతం చేసే నాయకుడికి అవకాశం ఇవ్వాలని అన్నారు.



## B.C రాష్ట్ర బందుకు సంపూర్ణ మద్దతు

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 18(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో డివిజన్లలో , నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు మున్సిపాలిటీల నందు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర బీసీ బందు కార్యక్రమంలో పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీలకు న్యాయం చేయాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 18న బీసీ జేఏసీ పిలుపునిచ్చిన బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతిస్తుంది.

బీసీల పట్ల నిజమైన చిత్త శుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ. తెలంగాణలో బీసీలు విద్య,ఉద్యోగ ,ఉపాధి మరియు రాజకీయాలలో (స్థానిక సంస్థల ఎన్నికల్లో) బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలనే కృతనిశ్చయంతో , దృఢ సంకల్పంతో బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించే దిశగా ప్రయత్నిస్తుంది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీలో బీసీ బిల్లు మరియు ఆర్డినెన్స్ ను ప్రవేశపెడితే బీజేపీ ,భారస పార్టీలు మద్దతు ఇచ్చినట్లే ఇచ్చి కోర్టులో నాటకమాడి స్థానిక ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్ రాకుండ అడ్డుకుని,బీసీలను మోసం చేసిన బీసీ ద్రోహులు ఈ బీజేపీ,భారస పార్టీలు. రాష్ట్రంలో బీజేపీకి 8 ఎంపీలు (ఇద్దరు కేంద్ర మంత్రులతో )సహా ఉండి ఏంటి ఉపయోగం. సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర బీజేపీ సర్కార్ మెడలు వంచి బీసీ బిల్లును ఆమోదింపజేసి చట్టం ద్వారా 9 వ షెడ్యూల్లో చేర్చడానికి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తే సహకరించాల్సిన బీజేపీ,భారస పార్టీలు మొహం చాటేశాయి.

బీజేపీ,భారస పార్టీలు ద్వంద్వ వైఖరిని అవలంబిస్తూ బీసీలకు ద్రోహం చేస్తున్నాయి. తెలంగాణాలో పూర్తి స్థాయిలో సమగ్ర కులగణన చేసి బీసీలకు న్యాయం చేసిందే కాంగ్రెస్ పార్టీ. బీసీ ప్రధాని, బీసీ ఉపరాష్ట్రపతి,బీసీ కేంద్ర మంత్రులు ఉన్నారు అని గొప్పలు చెప్పుకునే కేంద్ర బీజేపీ పార్టీ,నిజంగా బీసీలపట్ల చిత్త శుద్ధి ఉంటే బీసీల సంక్షేమం కోసం దేశ వ్యాప్తంగా కులగణన చేసి బీసీలకు న్యాయం చేకూర్చే దిశగా పనిచేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ముఖ్య నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## భువనగిరి పట్టణంలో తెలంగాణ బంద్‌లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి):– యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ కార్నర్ చౌరస్తా లో బీసీ రిజర్వేషన్ సాధన కోసం తెలంగాణ బంద్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. రిజర్వేషన్లు ఎవరు ఇచ్చే బిక్ష కాదని,అవి మా హక్కు అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 42% శాతం రిజర్వేషన్ రక్షించుకోవటమే ద్వేయంగా బీసీ జే ఏసీ పిలుపు మేరకుబంద్ లో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ ఎస్ పార్టీలో చేరికలు

జూబ్లీహిల్స్18 అక్టోబర్ (వాయిస్ టుడే): ఎర్రగడ్డ డివిజన్ భగత్ సింగ్ నగర్ లోని కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదగా 100 మంది బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం ఎర్రగడ్డ మాజీ డివిజన్ అధ్యక్షుడు జయంత్ ఆధ్వరంలో నిర్వహించారు.. జాయినింగ్ అయ్యేవర్లు భరత్.. మల్లి.. అజయ్, బాలకృష్ణ, కళ్యాణ్,అజయ్.. 100మంది టిఆర్ఎస్ పార్టీలో జాయినింగ్ అయ్యారు..



## మణికొండ శివాలయం అయ్యప్పస్వామి దేవాలయం నుండి శబరిమలై మహా పాదయాత్రకు అయ్యప్ప స్వాములు

### రాజేంద్ర గౌడ్ గురు స్వామి, సాయి రెడ్డి స్వామి ఆధ్వర్యంలో పాదయాత్ర

రాజేంద్ర నగర్ 18 అక్టోబర్ (వాయిస్ టుడే)శ్రీ శశి ప్రీతం రెడ్డి, మహేందర్ రెడ్డి సహా పలువురు అయ్యప్ప స్వాములు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడి కట్టుకొని భక్తిశ్రద్ధలతో మహా పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజలో మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుదోళ్ల శ్రీరాములు పాల్గొని అయ్యప్ప స్వాములకు ఆశీర్వాదాలు అందుకున్నారు. స్వాములు విజయవంతంగా మహా పాదయాత్ర పూర్తి చేసి, స్వామివారి అనుగ్రహం అందరిపైనా కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మధుసూదన్ రెడ్డి, అరవింద్, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ న మార్కెట్ ఏర్పుల కుమార్ నాయకులు శ్రవణ్ కుమార్, శివానందరెడ్డి రామిరెడ్డి, ఇందిరా,సంతోష్ మరియు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు..



## బీసీ బంద్ విజయవంతం...

### మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్..

నాచారం (వాయిస్ టుడే):స్థానిక సంస్థల ఎన్నికలలో బలహీనవర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాజ్యసభ సభ్యులు , బీసీ సంఘాల జేఏసీ కన్వీనర్ ఆర్ కృష్ణయ్య తెలంగాణ రాష్ట్ర బంద్ పిలుపుమేరకు. బీసీ రిజర్వేషన్ల సాధనకై చేపట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు మద్దతు తెలిపిన బిజెపి పార్టీ ఆదేశాల మేరకు బంద్ కార్యక్రమంలో పాల్గొని వ్యాపార సముదాయాలను స్వచ్ఛందంగా సహకరించాలని కోరుతూ మద్దతు తెలపడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న నాచారం డివిజన్ బిజెపి నాయకులు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ చంద్రమౌళి, సీనియర్ నాయకులు రాజి రెడ్డి, గంధ మల్ల గోపి, రమేష్, సురేందర్ స్వామి,క్రాంతికుమార్,వేణుగోపాల్,నవీన్ చింటు, మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులవాని, పార్వతి మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పరమేశ్వర్ రెడ్డి పిలుపు మేరకు బిసి బంద్ విజయవంతం

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):– బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కట్టుబడి ఇదే అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేయించి హై కోర్టు, సుప్రీంకోర్టు వరకు కొట్లాడుతున్నారని గుర్తు చేశారు. ఇదే డిమాండ్ పై రాష్ట్ర బంద్ లో ఉప్పల్ నియోజకవర్గం లోని అన్ని డివిజన్ల పరిధిలో అధ్యక్షుల ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయాలి

### – మల్కాజ్గిరి పార్లమెంట్ కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):– బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయాలని ఈరోజు బీసీ సంఘాల ఇచ్చిన పిలుపుమేరకు మల్కాజిగిరి పార్లమెంట్ ఉప్పల్ తెలుగుదేశం పార్టీ ర్యాలీ తీసి బందును జయప్రదం చేయడం జరిగినది. పాల్గొన్నవారు మల్కాజ్గిరి పార్లమెంట్ కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్ ఉప్పల్ డివిజన్ మాజీ అధ్యక్షులు ప్రకాష్ తిక్క తిల్కానగర్ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అంతకల్లా అశోక్ సీనియర్ నాయకులు కల్లూరి వేణు రామంతపూర్ డివిజన్ కాంట్రాక్టర్ కార్పొరేటర్ గిరి మహారాజ్ కొట్టాల బాలరాజ్ డాన్ బిక్షపతి తోట అశోక్ సుధాకర్ నర్సింగ్ రావు కిషన్ గౌడ్ రైడర్ రాజు నాయకులు బందులో పాల్గొన్నారు.



## భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో యాదాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక అభిప్రాయ సేకరణ

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: ఈ సమావేశంలో ఓడిశా రాష్ట్ర మాజీ మంత్రి AICC పర్యవేక్షకులు శరత్ రౌత్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య డీసీసీ అధ్యక్షుడు ఆండెం సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నామినేషన్ వేసిన శ్రీమతి శాగ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ తన భర్త 2008 లో ఎమ్మెల్యే కంటెస్టెంట్ చేశారు మరియు తన తండ్రి1978-1983 లో మాజీ శాసనసభ్యుడు పొశయ్య అని తెలుపుతూ కాంగ్రెస్ లో ఉంటూ ఈరోజు డిసిసి అధ్యక్షురాలుగా నామినేషన్ దాఖలు చేసినట్టు తెలిపారు



## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

### పాత, కొత్త దొంగల కదలికలపై ప్రత్యేక నిఘా: భాస్కర్ నాయక్, డిఐ చందానగర్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 18 (వాయిస్ టుడే): ఇళ్ల తాళాలు పగలగొట్టి ఇండ్లల్లో చోరీలు, బైకు దొంగతనాలు చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ మేరకు చందానగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ భాస్కర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణపేట జిల్లా మరికల్ మండలం జిన్నారం గ్రామానికి చెందిన ముద్దంగి భీమేష్ ఇళ్ల తాళాలను పగలగొట్టి చోరీలు చేయడంతోపాటు ద్విచక్ర వాహనాలను సైతం దొంగిలిస్తున్నాడు. ఈ క్రమంలోనే ఈ నెల 18వ తేదీన అనుమానాస్పద స్థితిలో తిరుగుతున్న భీమేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా అతను చేసిన నేరాలను అంగీకరించాడు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇంటి దొంగతనం, 2 మోటార్ సైకిళ్ల దొంగతనానికి అతను పాల్పడ్డాడు. అలాగే దుండిగల్, మక్తల్, చైతన్యపురి, హయత్‌నగర్ తదితర ప్రాంతాల్లోనూ ఇళ్ల దొంగతనాలు, బైక్ దొంగతనాలకు పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు. భీమేష్ నుంచి 2 మోటార్ సైకిళ్లు, 8 గ్రాముల బంగారం, 200 గ్రాముల వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. భీమేష్ గతంలో మొత్తం 42 కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చాడని పోలీసులు తెలిపారు. నిందితున్ని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన చందానగర్ క్రైమ్ ఎస్సై నరసింహారెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ శ్రీనివాస్ రెడ్డి, సాదిక్ అలీ, కానిస్టేబుల్స్ విట్టల్, మణికంఠ మరియు ఇతర సిబ్బందిని మాదాపూర్ డీసీపీ, మియాపూర్ ఏసీపీ అభినందించారు.



## అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న 3000 మంది

శేరిలింగంపల్లి, అక్టోబర్ 18 (వాయిస్ టుడే): హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్న ప్రసాద భోజన కార్యక్రమం 154 పూర్తి చేసుకుంది. 154 వ శనివారం అన్మదాన కార్యక్రమంలో సుమారు 3000 వేల మంది పాల్గొన్నారు. హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం చేపడుతున్న అన్నదానం కార్యక్రమం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. నిత్యం పనులు చేసుకుంటూ జీవనం గడిపే తమకు ప్రతి వారం ఉచిత భోజనం అందజేయడం పట్ల హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా రుద్రారం మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో రుద్రారం గ్రామ శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో సిద్ది గణపతి కి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వివిధ నాయకులు ఘనంగా సన్మానించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు అనంతరం మాట్లాడుతూ గ్రామ ప్రజలపై సిద్ధి గణపతి ఆశీస్సులు ఉండాలని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని నా యొక్క జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు గోవర్ధన్, కుమార్ ,శంకర్, శ్రీనివాస్, గుడ్ల కుమార్, జ్ఞానేశ్వర్,రుక్మారెడ్డి, సంతోష్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, రాము, తదితరులు పాల్గొన్నారు.





# సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ ఆధ్వర్యంలో రజనీకాంత్ సంగానికి ఆత్మీయ సత్కారం

హైదరాబాద్: అక్టోబర్ 18(వాయిస్ టుడే): గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ ఆధ్వర్యంలో అమెరికా రాజధాని వాషింగ్టన్ డిసిలో ఘనంగా, అట్టహాసంగా నిర్వహించిన జాతీయ మున్నూరు కాపు సమ్మేళనం నిర్వాహకులు మరియు గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ కన్వీనర్ రజనీకాంత్ సంఘాని ఇటీవల ఇండియాకు వచ్చిన సందర్భంగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోనీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం శ్రీనగర్ కాలనీలోనీ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గం మరియు మున్నూరు కాపు నేతలు ఘన స్వాగతం పలికారు. రజనీకాంత్ సంఘానికి మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుటం పురుషోత్తం రావు పటేల్ ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య పటేల్ శాలువాత వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్ పటేల్ పూల బొకేతో ఘనంగా స్వాగతం పలికి ఆత్మీయ సమయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సత్కార కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో రజనీకాంత్ సంఘాని కన్వీనర్ గా గ్లోబల్ మున్నూరు కాపుల సమ్మేళనాన్ని విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమని అన్నారు. అమూల్యమైన సమయాన్ని ఇచ్చి రాష్ట్ర కార్యాలయానికి విచ్చేసిన రజనీకాంత్ సంఘాని కి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రజనీకాంత్ కు ఘన స్వాగతం పలికిన రాష్ట్ర కార్యవర్గానికి మరియు కుల ప్రముఖులకు సర్దార్ పుటం పురుషోత్తం రావు అభినందనలు తెలిపారు. ఎంత ఎదిగినా ఒదిగే వ్యక్తి రజనీకాంత్ అని ఈ సందర్భంగా పురుషోత్తమరావు పొగడ్తలతో ముంచెత్తారు. తెలంగాణ రాష్ట్రం మున్నూరు కాపు సంఘం తరపున అంతర్జాతీయ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న హరి శంకర్ పటేల్ దంపతులు, రమేష్ పటేల్ తదితరులను ఈ సందర్భంగా పురుషోత్తమరావు అభినందించారు. అమెరికాలోని వాషింగ్టన్ డిసి లో అంతర్జాతీయ మున్నూరు కాపు సమ్మేళనానికి హాజరైన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరి శంకర్ పటేల్ మాట్లాడుతూ రజనీకాంత్ కన్వీనర్ గా మున్నూరు కాపు సమ్మేళనం అట్టహాసంగా జరిగిందన్నారు. వేలాది మందికి సాంప్రదాయబద్ధంగా ఏర్పాట్లు జరిగాయని, హైందవ సాంప్రదాయానికి నిలువుటద్దంగా సమ్మేళనం జరిగిందని కొనియాడారు. అనంతరం ముఖ్య అతిథి, అంతర్జాతీయ మున్నూరు కాపు సమ్మేళనం రూప శిల్పి, జిఎంఏ కన్వీనర్ రజనీకాంత్ సంఘాని మాట్లాడుతూ గ్లోబల్ స్థాయిలో మున్నూరు కాపులను ఏకతాటి మీదికి తీసుకురావాలన్న ఏకైక లక్ష్యంతోనే అమెరికాలోని వాషింగ్టన్ డిసి లో గ్లోబల్ మున్నూరు సమ్మేళనాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అమెరికాలో స్థిర నివాసం ఏర్పరచుకున్న కుల ప్రముఖుల ఆధ్వర్యంలో తాను కన్వీనర్ గా మున్నూరు కాపు సమ్మేళనాన్ని విజయవంతంగా పూర్తిచేయడం జరిగిందని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో మున్నూరు కాపులకు అన్ని రకాలుగా అండగా నిలబడాలన్న ఆకాంక్షతో తాము పని చేస్తున్నామని రజనీకాంత్ వివరించారు. 28 సంవత్సరాల క్రితం అమెరికాకు వెళ్లిన తాను, కుల ప్రముఖులు అందరం కలిసి భవిష్యత్తు తరం ఎలాంటి ఇబ్బందులు పడొద్దు అనే ఏకైక లక్ష్యం తో గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అందరిని వ్యక్తిగతంగా కలవలేకపోయినప్పటికీ, లక్షలాది మున్నూరు కాపుల అందరికీ సందేశం ఇవ్వగలిగామని రజనీకాంత్ సంతృప్తిని వ్యక్తం చేశారు. తదుపరి సమ్మేళనాన్ని దుబాయ్ లో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని అన్నారు. ఈ మేరకు అక్కడి కుల ప్రముఖులతో చర్చలు ప్రారంభించామని వివరించారు. మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో తనకు ఇంత ఘనంగా, అద్భుతంగా స్వాగతం పలకటం పట్ల రజనీకాంత్ సంఘాని ధన్యవాదాలు తెలిపారు. అమెరికాలో ఉన్నా, ఎక్కడ ఉన్న మీ వాడినే అని, మున్నూరు కాపుల సంక్షేమం, అభివృద్ధి గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ ఏకైక లక్ష్యమని సభికుల హర్షద్వానాల మధ్య రజనీకాంత్ సంగాని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పెద్ది పెంటయ్య, ప్రధాన కార్యదర్శి చల్ల హరిశంకర్, కార్యనిర్వాహన అధ్యక్షులు మంగళరావు లక్ష్మణ్, ఉపాధ్యక్షులు (అధికార ప్రతినిధి) ఉప్పు రవీందర్, ఉపాధ్యక్షులు (అధికార ప్రతినిధి) వాసాలా వెంకటేష్, ఉపాధ్యక్షులు పర్వత సతీష్, ఉపాధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ కార్యదర్శి (అడ్మినిస్ట్రేషన్) ఆకుల సత్యనారాయణ, కార్యనిర్వాహన కార్యదర్శి యంజాల పద్మయ్య, కార్యనిర్వహణ కార్యదర్శి బొట్టు రాం, కార్యనిర్వహక కార్యదర్శి ఇందురి తిరుపతి, కార్యనిర్వహక కార్యదర్శి పెతిక రమేష్ కార్యనిర్వహక, అధ్యక్షులు హైదరాబాద్ జిల్లా గుండ్ల పల్లి శేసగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు (న్యాయ విభాగం) నలువాలా రవీందర్, కార్యదర్శి జిల్లా కార్యదర్శి కరీంనగర్ సాధనవేణి శ్రీకాంత్, డివిజన్ అధ్యక్షులు, పంతులు మల్లయ్య, ఆకుల శివ, దండు వినోద్, బత్తుల కిరణ్, సీనియర్ జర్నలిస్ట్ దాదె వెంకట్ ఇతర కుల ప్రముఖులు ఈ అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి

### బీసీ జర్నలిస్ట్ అసోసియేషన్ (జేఏసీ)

కూకట్ పల్లి, అక్టోబర్ 18(వాయిస్ టుడే): బీసీ రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలనీ, బీసీ జర్నలిస్ట్ అసోసియేషన్ (జేఏసీ)సభ్యులు తొట్ల పరమేష్, కొహీర్ నాగరాజు, తేళ్ల హరికృష్ణ, దాదే వెంకట్ అన్నారు. తెలంగాణ లో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల కోసం విడుదల చేసిన జీవోకు చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని కోరుతూ, శనివారం చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో భాగంగా, కేపీహెచ్ బీ రోడ్ నెంబర్ వన్, గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో, జీవో నెంబరు 9 ను విడుదల చేసి ఎన్నికలకు సిద్ధం కాగా కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా చట్టబద్ధత కల్పించకుండా తాత్సారం చేస్తుందని విమర్శించారు. "తెలంగాణలో బీసీ వర్గాల సంక్షేమం కోసం జర్నలిస్టులు ఫ్రంట్ లైన్‌లో పనిచేసి సాధించిన విజయాలు గుర్తించాలన్నారు. ఇప్పుడు బీసీ రిజర్వేషన్ సాధనానికి కూడా ఇదే కృషి కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో జర్నలిస్ట్ లు నామాల శ్రీధర్, శ్రీకాంత్, గాదె లక్ష్మణ్ గౌడ్, కిషోర్ భాస్కర్ చారి,పంతం వెంకటేష్, నరసింహ,శంకర్, గోపీకురుమ,బంటు ప్రవీణ్, చంద్రశేఖర్, రాము, హరి, వెంకటేష్, నాగరాజు, ఉప్పల శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






# బీసీలకు జరిగిన అన్యాయానికి బీజేపీ నైతిక బాధ్యత వహించాలి

## హిందూ బీసీ మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్

**సీపీఐ, కాంగ్రెస్, జనసేన, ఏం.ఆర్.పి.ఎస్., బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త బంద్ విజయవంతం .....**

**జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి తెలంగాణ తల్లికి పూలమాలలు వేసి ర్యాలీని ప్రారంభించారు...**

**హిందూ బీసీ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్**




కూకట్‌పల్లి, అక్టోబర్ 18(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షులు ఆకుబత్ని ప్రవీణ్ అధ్యక్షత వహించగా, తదితర బి.సి. రిజర్వేషన్ కోసం మద్దతుగా పలువురు నాయకులు బందు ఉద్దేశించి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తెలంగాణలో అధికారం లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ 33శాతంగా ఉన్న స్థానిక సంస్థల రిజర్వేషన్ను 27 శాతం తగ్గించి బీసీలకు ద్రోహం చేసిన ఘనత వహించిన పార్టీగా అవతరించిందని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించి శాసనసభలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఆ బిల్లును తొక్కి పెట్టి బీసీలకు తీరని ద్రోహం చేశారని తెలిపారు. తాజాగా సుప్రీంకోర్టు తీర్పు వల్ల బీసీలకు మరింత అన్యాయం జరిగిందని, 50శాతంతో ఎన్నికలు నిర్వహించవచ్చని, 10శాతం ఈడబ్ల్యూ ఎస్ అమలు అంటూ బీజేపీ ద్వంద్వ వైఖరిని కనబర్చడం సిగ్గు చేటు అన్నారు. సామాజిక ఉద్యమంగా బీసీ రిజర్వేషన్లను సాధించాలని వారు అన్నారు....ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,చందు బీసీ మహాసభ రాష్ట్ర కార్యదర్శి భక్తుల రామ్ నర్సయ్య రాష్ట్ర కోశాధికారి చింతల వెంకటస్వామి పంతుల మల్లయ్య యాదగిరి అంతుల సాయికుమార్ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బిక్షపతి నాయి నారాయణాయ నాయి మండల కార్యదర్శి కుమ్మరి స్వామి, బి.సి మహా సభ రాష్ట్ర అధ్యక్షులు సంజీవ, ఓబీసీ జాతీయ నాయకులు ఐలయ్య,జనార్ధన్, పల్లె దత్తాత్రేయ, ,జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నందగిరి సతీష్,కాంగ్రెస్ 126 డివిజన్ అధ్యక్షులు గణేష్, పద్మశాలి సంఘం నాయకులు మాయకోటి ప్రభాకర్, బోడ రాజు, సోమయ్య, విశ్వకర్మ సంఘం నాయకులు బ్రహ్మానంద చారి,సాగర సంఘం అధ్యక్షులు రామకృష్ణ సాగర్ ఆధ్వర్యంలో సంఘసభ్యులు, ఏం.ఆర్.పి.ఎస్ నాయకులు డప్పు రామస్వామి, తొండ వెంకట, బాబు, మైనారటి నాయకులు సయ్యద్ రషీద్, గోర్ మియా, గొల్ల కూర్మ యాదవ సంఘం నాయకులు చిగురు వెంకటేష్ , వీర స్వామి, బి.సి.సంక్షేమ సమితి నాయకులు డోంగ్లి శ్రీనివాస్, మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండపల్లి రజిత, బాలబోయిన లలిత,కొత్వాల్ సంతోష, జ్యోతి, దొంగ్లి వేణువర్ధన్, ఈశ్వర్, పిల్లి శ్రీనివాస్, హరినాథ్, వెంకటస్వామి సాగర్, శివసాగర్ , సహదేవరెడ్డి ,తదితరులు వందలాది మంది బందు లో పాల్గొని విజయవంతం చేశారు....



# బీసీ బంద్ ప్రశాంతం



రామకృష్ణాపూర్ అక్టోబర్ 18 (వాయిస్ టుడే): రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ సంఘాల పిలుపుతో బీసీ బంద్ శనివారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రశాంతంగా ముగిసింది. బీసీ రిజర్వేషన్ల పెంపు ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలు, వంటి పలు డిమాండ్లతో బీసీ సంఘాలు బంద్ కు పిలుపునిచ్చాయి. ఈ బంద్ లో వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు బంద్ లో పాల్గొన్నారు. ఉదయం నుంచి అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## మాడ్గులపల్లి మండల కేంద్రంలో విజయవంతంగా బీసీ బంద్

### భూపతి నరేష్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి

వాయిస్ టుడే అక్టోబర్ 18 (మాడుగుల పల్లి): తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని బిసి సంఘాల చేపట్టిన తెలంగాణ బందుకు మద్దత్తు గా మాడ్గులపల్లి మండల కేంద్రంలో బందు చేయడం జరిగింది భూపతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్లను సాధించుకునేందుకు ఐక్యంగా ఉద్యమిద్దాం..అఖిలపక్ష నాయకుల మద్దతుతో బీసీ బంద్, పార్టీలకతీతంగా తెలంగాణ రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో, 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధననే లక్ష్యంగా తెలంగాణ బంద్ బీసీలకు హక్కైన 42 శాతం రిజర్వేషన్లు ప్రభుత్వం తక్షణం అమలు చేయాలి. బీసీలను నిర్లక్ష్యం చేయడం సమాజానికి అన్యాయం. రాజకీయ, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలి అని కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి పుల్లంల సైదులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మునుగోటి యాదయ్య పార్టీ జిల్లా నాయకులు జరిపోతుల రాములు గౌడ్ బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఉరిబండి శ్రీనివాస్ యాదవ్ బీసీ సంఘము జిల్లా నాయకులు ఎరుకల వెంకన్న బి ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పుల్లంల ఏడుకొండలు బీసీ సంఘము మహిళా అధ్యక్షురాలు చిత్తలూరి నాగమణి భూపతి విగ్నేష్ జీవన్ శ్యాం పవన్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య శిబిరం ఏర్పాటు



రామకృష్ణాపూర్ అక్టోబర్ 18 (వాయిస్ టుడే) : మందమర్రి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి జాహ్నవి ఆధ్వర్యంలో పట్టణంలోని బి-జోన్ శిశు మందిర్ పాఠశాలలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పలువురికి బీపీ, షుగర్, క్షయ టెస్ట్ లు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో 100మంది కి వైద్య పరీక్షలు నిర్వహించారు.మెరుగైన వైద్యం కోసం 40 మంది ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగింది. ఈ యొక్క క్యాంప్ మందమర్రి ఏరియాలో నిర్వహించడం జరుగుతుందని, ప్రజలందరూ ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి జాహ్నవి కోరారు. అదేవిధంగా క్షయ వ్యాధితో బాధపడుతున్న రోగులే కాకుండా వారి కుటుంబ సభ్యులు కూడా వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సురేఖ, టి.బి సూపర్వైజర్ కుమార్, ఆశా వర్కర్లు, ఏ ఎన్ ఎం లు,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



## వేములవాడ రాజన్నను దర్శించిన శ్రీ శ్రీ శ్రీ దత్తగిరి మహారాజ్


వాయిస్ టుడేబీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 18: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని బర్దిపూర్ (సంగారెడ్డి జిల్లా) కు చెందిన శ్రీ శ్రీ శ్రీ దత్తగిరి మహారాజ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి రాగానే ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వస్తి వచనాలతో స్వాగతం పలికారు. శ్రీ స్వామి వారి దర్శనం అనంతరం కళ్యాణ మండపంలో స్వామివారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదాన్ని ఆలయ అధికారులు మహారాజ్ కి అందజేశారు. వారి వెంట ప్రోటోకాల్ సహాయ కార్యనిర్వహణ అధికారి జి అశోక్ కుమార్ ఆలయ పర్యవేక్షకులు రాజేందర్ ఆలయ అర్చకులు వేద పండితులు ఉద్యోగులు ఉన్నారు.



## కేంద్రీయ విద్యాలయ స్కూల్‌లో ముందస్తు దీపావళి వేడుకలు

వాయిస్ టుడేబీరాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 18, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తంగళ్లపల్లి మండలం పద్మనగర్ లో కేంద్రీయ విద్యాలయ స్కూల్ లో ముందస్తు దీపావళి వేడుకల గూర్చి విద్యార్థుల్లో పండుగ ప్రాముఖ్యతను మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయడానికి పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది ?ఈ వేడుక ముఖ్యంగా విద్యార్థులకు దీపావళి పండుగ యొక్క ప్రాముఖ్యతను గురించి గజభింకర్ దివ్య, అర్చన ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ స్కూల్ యూనిఫాంలో ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. దీపావళి వేడుకల్లో నరకాసుర వధ ప్రదర్శన గూర్చి తల్లిదండ్రులను అడిగి తెలుసుకోవాలని ఈ ఘట్టం వేడుకలకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది కేంద్రీయ విద్యాలయ పాఠశాలలో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం పట్ల ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్స్ సంతోషం వ్యక్తం చేశారు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బి.సి సంఘం ఆధ్వర్యంలో జరిగే కార్ ర్యాలీని విజయవంతం చేయండి



శాయంపేట (వాయిస్ టుడే ): తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకోవడమే ధ్యేయంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 18న జరిగిన తెలంగాణ రాష్ట్ర బంద్‌కు మండల మున్నూరు కాపు సంఘం తరపున సంఘీభావం తెలిపి విజయవంతం జరిగిన సందర్భంగా ఆదివారం ఉదయం 9 గంటలకు శాయంపేట మండలం కేంద్రంలో జరిగే కార్ ర్యాలీలో ప్రతి ఒక్కరు పాల్గొని బీసీల ఐక్యతను సమాజానికి చాటి చెప్పాలని మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు జక్కుల రఘు పిలుపునిచ్చారు. కావున ప్రతి ఒక్క బీసీ బిడ్డ సరైన సమయంలో నాణ్యమైన నిరసన తెలుపవలసిన అవసరం వచ్చింది అని, 42% రిజర్వేషన్ను ఇప్పుడు సాధించుకోకుండా మరింత ఆలస్యం జరిగితే మన బీసీ లో చాలా నష్టపోయే ప్రమాదం ఉంది కావున మండలంలోని వివిధ గ్రామాల బీసీ బిడ్డలు పెద్ద సంఖ్యలో పాల్గొని రేపటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి వివేక్



రామకృష్ణాపూర్ అక్టోబర్ 18 (వాయిస్ టుడే): క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాధిత కుటుంబాలను శనివారం మంత్రి వివేక్ వెంకటస్వామి పరామర్శించడం జరిగింది.కుర్మపల్లికి చెందిన బైర మల్లేష్ నాయనమ్మ ఇటీవల కాలంలో పరమపదించారు. అదేవిధంగా16 వార్డ్ కాంగ్రెస్ నాయకులు కట్ల రమేష్ తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు యమహా శ్రీనివాస్, మారేపల్లి రాజయ్యల ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథ రెడ్డి, నాయకులు గాండ్ల సమ్మయ్య, పుల్లూరి కళ్యాణ్ ,పలిగిరి కనకరాజు, ఎర్రబెల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## బిసి బంద్ పిలుపు మద్దతుగా గోషామహల్‌లో ఆర్.వి.మహేందర్ కుమార్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

హైదరాబాద్, అక్టోబర్ 18(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రము లో 42శాతం రిజర్వేషన్ కల్పించాలని బిసి జేఏసీ బంద్ పిలుపు మేరకు గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఆర్.వి.మహేందర్ కుమార్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.నియోజకవర్గం లో పెట్రోల్ బంక్ లను అన్ని దుకాణ సముదాయాలను మూసివేయించి బంద్ కు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమం లో సురేష్ ముదిరాజ్, శ్రీనివాస్ యాదవ్,వినోద్ యాదవ్,, దత్తు, శైలేష్, కొండ అశోక్,, శేఖర్, సందీప్, జగదీష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.




## శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభోత్సవం

### ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి

వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 18 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17 వ డివిజన్ విష్ణుపురి కాలనీ రోడ్డు నెంబర్ 23 లో నూతనంగా ఏర్పాటు చేసిన శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.యజమాని వెంకటేష్ ఆహ్వానం మేరకు, ఈ కార్యక్రమానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్.వి. ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి ముఖ్య అతిథిగా హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా రవి, మాట్లాడుతూ ప్రజలకు ఆధార్ సేవలు సులభంగా అందుబాటులోకి రావడం చాలా సంతోషకరం. ఆధార్ కార్డు ఇప్పుడు ప్రతి పౌరుడికి అత్యవసరమైన పత్రం. ప్రజలందరూ ఈ ఆధార్ నమోదు కేంద్రమును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ అమర్నాథ్, సోమలింగం, సత్యనారాయణ, మరియు యజమాని వెంకటేష్ కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు, బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.?



## సాయి హిల్స్ కాలనీలో శ్రమదాన కార్యక్రమం

### పాల్గొన్న దొంతిరి హరి శంకర్ రెడ్డి - మాజీ కార్పొరేటర్

వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 18 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ పరిధిలోని సాయి హిల్స్ కాలనీ అసోషియేషన్ వారి ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లొ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, పాల్గొని కాలనీ వాసులతో కలిసి కాలనీ పరిశుభ్రత లొ భాగంగా రోడ్ ఇరువైపులా వున్న గడ్డిని,పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. ఈ శ్రమదాన కార్యక్రమం లొ కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు మధుసూదన్, మోహన్ రెడ్డి, భానుశేఖర్, రాంలింగారెడ్డి,రాజేశ్వరి,వేణుగోపాల్, హరి, అశోక్ రెడ్డి, పోతురాజు, రాకేష్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మహేష్, రఘు, మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బంద్‌లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### బిజెపి ఎంపీలు ఇక్కడ సై అంటూనే, ఢిల్లీకి వెళ్ళగానే నై అంటున్నారు: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 18 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ బస్ డిపో ముందు బైఠాయించి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేసిన ప్రభుత్వ విప్, బీసీ సంఘాల జెఏసీ ఇచ్చిన పిలుపు మేరకు వారికి మద్దతుగా వేములవాడ ఆర్టీసీ డిపో వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అధ్వర్యంలో ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. వేములవాడ లో కొనసాగుతున్న బంద్ విజయవంతం చేయాలని,బైక్ పై వెళ్ళి స్వయంగా పరిశీలించారు.ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, తెల్లవారుజామున నుండే డిపో నుండి బస్సులు బయటకు వెళ్లకుండా ధర్నా చేశారు.సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నా, రిజర్వేషన్లపై ప్రధాని మోడీ దగ్గర ఎందుకు మాట్లాడలేకపోతున్నారని ప్రశ్నించారు. బీజేపీ ఎంపీలు ఇక్కడ "సై" అంటూనే, ఢిల్లీకి వెళ్ళాక "నై" అంటున్నారని తీవ్రంగా విమర్శించారు. బీసీ బిడ్డల నోటివద్దకు వచ్చిన బుక్కను తీసివేయవద్దని హెచ్చరించారు. అలాగే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల పోరాటానికి బీఆర్ఎస్ నేతలు మద్దతు ఇవ్వలేకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. బిల్లుకు మద్దతుగా బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడలేని బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా బీసీ బిల్లుకు అనుకూలంగా స్పష్టమైన వైఖరి వెల్లడించాలని ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక బీసీ సంఘాల నేతలు, అన్ని కుల సంఘాల నాయకులు, స్థానిక కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం, 19 అక్టోబరు 2025

# 1500 వందల సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులపై సంతకాలు చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

### నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజల సమస్యలను తీర్చుతున్న రూరల్ ఎమ్మెల్యే



నిజామాబాద్ రూరల్ అక్టోబర్ 18: నగరంలోని గూపన్ పల్లి బైపాస్ లో గల నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో శనివారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ఒకే రోజు 1500 ల సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులపై సంతకాలు చేశారు. నియోజకవర్గ ప్రజల క్షేమం కొరకు, ప్రతినిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, తనదైన శైలిలో ముద్ర వేసుకున్నారు. నియోజకవర్గ ప్రజలు ఆనారోగ్య సమస్యల వల్ల ప్రైవేటు ఆసుపత్రిల్లో చూయించుకొని బిల్లు చెల్లించిన తర్వాత సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ఎమ్మెల్యే భూపతి రెడ్డి వద్ద దరఖాస్తు చేసుకోవడం జరుగుతున్నది. రికార్డు స్థాయిలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులు వస్తున్నాయి. రాజకీయ పార్టీలకు అతీతంగా, ప్రజలకు కార్యకర్తలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ, సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులను స్వీకరించి, వేను వెంటనే హైదరాబాదులోని సచివాలయానికి పంపడం జరుగుతుంది. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రాగానే మండలాల గ్రామాల వారీగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అందజేస్తున్నారు.



# విలీన గ్రామాల రైతుల ఐక్యవేదిక

### ప్రభుత్వ విప్‌కు వినతి పత్రం

వాయిస్ టుడేబీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 18: రాజన్న సిరిసిల్ల జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాలకు చెందిన మాజీ కౌన్సిలర్లు, విలీన గ్రామాల రైతులు కలిసి, వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలిసి వారి సమస్యలను వివరించారు.విలీన గ్రామాలైన చిన్న బోనాల, పెద్ద బోనాల, పెద్దూర్, సర్దాపూర్ ముష్టి పెల్లి, చంద్రంపేట, రగుడు, వెంకటాపూర్ గ్రామాలకు చెందిన రైతులకు వడ్లు ఆరబెట్టుటకు సరైన స్థలం లేనందున, మేము గత ఐదు సంవత్సరాలుగా సిరిసిల్ల రెండవ బైపాస్ ను వడ్లు ఆరబెట్టుకోవడానికి ఉపయోగించు కుంటున్నామని వివరించారు.ఈసారి కూడా బైపాస్ కు వడ్లు ఆరబెట్టుకోవడానికి అవకాశం ఇప్పించవలసిందిగా వారిని కోరారు.దీనికి వారు సానుకూలంగా స్పందించి, జిల్లా కలెక్టర్ , సంబంధిత అధికారులతో మాట్లాడి, వడ్ల కొనుగోలు కేంద్రానికి కృషి చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా ప్రతి గ్రామానికి , వార్డులకు ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కేటాయించిన స్థలాలకు వాహనాలు పోవడానికి రోడ్లు, కాంపౌండ్ వాల్ ఒక షెడ్డు నిర్మించి రైతులకు సహకారం అందించాలని కోరారు. సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి రైతుల సమస్య కొరకై పరిష్కరిస్తామని తెలిపారు . కార్యక్రమంలో 10వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ బొల్గం నాగరాజు గౌడ్ , 24 వ వార్డు బుర్ర లక్ష్మి శంకరయ్య, ముష్టి పెల్లి రగుడు చంద్రంపేట పెద్ద బోనాల పెద్దూర్ వెంకటాపూర్ గ్రామ రైతులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.



# కత్తులతో హల్‌చల్ చేసిన యువకులు అరెస్ట్

- దాడి చేసిన కొన్ని గంటల్లోనే అదుపులోకి తీసుకున్న పోలీసులు
- కత్తులు, కారు స్వాధీనం, యువకుల రిమాండ్

### వివరాలను వెల్లడించిన ఎస్సై శ్రావణ్ కుమార్

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్-18 వాయిస్ టుడే: సుల్తానాబాద్, మండలంలో సంచలనం సృష్టించిన యువకుల కత్తుల దాడిలో ఐదుగురు నిందితులను పోలీసులు కొన్ని గంటల్లోనే అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు. ఎస్సై శ్రావణ్ కుమార్ కథనం ప్రకారం గోదావరిఖని ప్రాంతానికి చెందిన గొల్ల మహేష్ ముప్పై ఏడు సంవత్సరాలు పెద్దపల్లి శాంతినగర్ కు చెందిన మహేష్ బావమరిది మబ్బు ప్రవీణ్ ముప్పై ఆరు సంవత్సరాలు గతంలో నరసయ్య పల్లి లో ఉన్న బంధువుల ఇంటికి వచ్చేవారని మార్గమధ్యలో గర్రెపల్లి వద్ద ఉన్న నయీమ్ పాషా చికెన్ సెంటర్ వద్ద చికెను కొనుగోలు చేసేవారని గతంలో కొనుగోలు చేసిన సందర్భంలో నయీమ్ పాషా చికెన్ కొద్దిగా ఆలస్యంగా ఇవ్వడంతో గొడవ కు దిగారని షాపులో ఒక్కడినే ఉండడంతో ఆలస్యంగా ఇచ్చారని యజమాని చెప్పినా దానిని మనసులో పెట్టుకొని నయం పాషా ను ఎప్పటికైనా చంపుతామని బెదిరించి వెళ్లిపోయారని అనంతరం పథకం రచించి తమ స్నేహితులు అయినా జమ్మికుంట ప్రాంతానికి చెందిన ఆకుల శంకర్ వర్మ ముప్పై సం లు గోదావరిఖని లో నివసిస్తున్నాడని, మరో మిత్రుడు గోదావరిఖనిలో నివసిస్తున్న బలి మహేందర్ గోదావరిఖనికి చెందిన మరో మిత్రుడు కొత్తూరు సంపత్ కుమార్ నలభై రెండు సం లు ఐదుగురు కలసి నయీమ్ పాషను చంపాలని తమ కారులో గురువారం సుల్తానాబాద్ మండలం లోని గొల్లపల్లి కి చేరుకొని అక్కడ మద్యం సేవించి నయీమ్ పాషా ను అంతమొందించేందుకు దాదాపు సాయంత్రం ఏడు గంటల సమయంలో గర్రెపల్లిలోని నయీమ్ చికెన్ సెంటర్ వద్దకు చేరుకొని నయీమా చంపాలని పథకంలో భాగంగా చికెన్ సెంటర్ లోకి వెళ్లి చికెన్ కావాలని అడిగి గొడవకు దిగారు. చికెన్ సెంటర్లో నయీమ్ తమ్ముడు రషీద్ లు ఉండగా ఇద్దరిపై గొడవకు దిగారని గొడవ దిగిన ఐదుగురు ఒకేసారి చేతులతో పిడి గుద్దులు గుద్దుతూ చికెన్ కొట్టే కత్తులను తీసుకొని నయీమ్, అతని తమ్ముడు రసీదు లపై దాడికి పాల్పడ్డారని సంఘటన గమనించిన చుట్టుపక్కల వారు రావడంతో తమ కారులో గోదావరిఖనికి పారిపోయారని తెలిపారు. హైదరాబాద్ కు వెళ్లి తల దాచుకుందామని వెళుతున్న క్రమంలో శుక్రవారం సుల్తానాబాద్ పోలీసులు మండలంలోని కాట్నపల్లి సమీపాన పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నిందితులు వాడిన కారు పోలీసుల సమీపానికి రాగానే వారిని గమనించిన పోలీసులు నిందితుల ను ఐదుగురిని వారు హత్యకు ఉపయోగించిన కత్తులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిధితులను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.





# అన్ని పక్షాల భాగస్వామ్యంతో హుస్నాబాద్ పట్టణ బీసీ బంద్ సక్సెస్

### పట్టణవ్యాప్తంగా రోడ్డెక్కిన బీసీలు 42% రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్

### పార్టీలకు అతీతంగా నిరసనలు ఆందోళనలు

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 19 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు ఉదయం నాలుగు గంటల నుంచి అఖిలపక్ష నాయకులు బీసీ సంఘాల నాయకులు హుస్నాబాద్ పట్టణ వ్యాప్తంగా బీసీ బందును ప్రశాంతంగా కొనసాగించారు ఉదయం బస్సు డిపో ఎదుట నిరసన తెలిపి బస్సులను బయటకు వెళ్లకుండా ఆపించి వేశారు అంతేకాకుండా పట్టణ వ్యాప్తంగా కలియతిరిగి పట్టణంలోని చిరు వ్యాపారులు షాపులు మరియు వివిధ వ్యాపార సంస్థలు పెట్రోల్ బంకులు అన్ని భాగస్వామ్య పక్షాలతో కలిసి బందును నిర్వహించారు అంబేద్కర్ చౌరస్తాలో వంటావార్పుకార్యక్రమం చేపట్టి బీసీ బంధువుల ందరికీ టిఫిన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మరియు ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తా నుండి అన్న బేరి విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లిబీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ అయితే తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ ఐకాసా ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా బందు ప్రశాంతంగా కొనసాగింది అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బీసీ బందును పాటించాయి ఈ బందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ సీపీఐ సిపిఎం డిజె సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మావోయిస్టు పార్టీలతో పాటు ఎంఆర్పిఎస్ మాల మహానాడు ఆదివాసి గిరిజన సంఘాలు ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయని తెలిపారు వారందరికీ బీసీ జేఏసీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు హుస్నాబాద్ పట్టణ అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే 42 శాతం రిజర్వేషన్లను బీసీ వర్గాలకు కల్పించాలని డిమాండ్ చేశారు స్వతంత్రం వచ్చినప్పటి నుంచి బీసీ వర్గాలు ఎస్సీ ఎస్టీ మైనార్టీ రిజర్వేషన్ లేక దినస్థితిని అనుభవిస్తున్నాయని కొన్ని సందర్భాల్లో అయితే ఉద్యోగ అవకాశాల్లో ఎస్సీల కంటే కూడా తక్కువ శాతం ఉందని ఓసిలది ఎక్కువ శాతం ఉందని కాబట్టి అనగారిన వర్గాలను అభివృద్ధి చేయాలంటే కేంద్ర ప్రభుత్వం 42% రిజర్వేషన్లను కచ్చితంగా కల్పించాల్సిందేనని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ధర్నా రాస్తారోకాలు చేపడతామని తెలియజేశారు అంతేకాకుండా తెలంగాణ కాకుండా దేశవ్యాప్తంగా వినిపిస్తున్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం కచ్చితంగా నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు అన్ని పక్షాల భాగస్వామ్యంతో బీసీ బందు విజయవంతంగా సక్సెస్ అయిందని విజయవంతం కావడానికి సహకరించిన అన్ని భాగస్వామ్య పక్షాలకు మరియు పట్టణ ప్రజలకు వ్యాపారస్తులకు బీసీ సంఘం నాయకులు అఖిలపక్ష నాయకులు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కే డం లింగమూర్తి సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్యబీసీ జేఏసీ నాయకులు మేకల వీరన్న యాదవ్ గంపల శ్రీనివాస్ మరియు మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి అన్వర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిత్తర్ రవీందర్ బీఎస్పీ పార్టీ ఇంచార్జ్ పచ్చిమట్ల రవీందర్ మాజీ కౌన్సిలర్లు వల్లపు రాజు బుల్లి కల్పనా శ్రీనివాస్ పున్న లావణ్య సది కాంగ్రెస్ సీనియర్ నాయకులు బూరుగు కృష్ణ స్వామి మైదా శెట్టి వీరన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపే మల్లేష్ బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు పెరుమళ్ళ నరస గౌడ్, రాములు మరియు అఖిలపక్షం నాయకులు, బీసీ నాయకులు పాల్గొన్నారు.



# ముస్తాబాద్ నవభారత్ హై స్కూల్ నందు దీపావళి సంబరాలు

కృష్ణా జిల్లా గన్నవరం: శనివారం సాయంత్రం ముస్తాబాద్ నవభారత్ హై స్కూల్ నందు దీపావళి పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ షేక్ ఇమామ్ మాట్లాడుతూ పాఠశాలలో అన్ని మతాల యొక్క విశిష్టతను తెలియజేస్తూ అన్ని ముఖ్య పండుగలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ముందుగా కార్యక్రమంలో నరకాసుర వధ ను నిర్వహించామని అనంతరం విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పంచి పెట్టడం జరిగిందని, విద్యార్థిని విద్యార్థులు ప్రమిదలతో దీపాలు వెలిగించారని తెలియజేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు కాకర పోవొత్తులు చిచ్చుగొడ్లు వెలిగించి పండుగను ఘనంగా నిర్వహించినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో షేక్ జాకీర సుల్తానా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ సాధించేంతవరకు పోరాటం కొనసాగిస్తాం

### హుజూర్నగర్ బిసి బందుకు సంపూర్ణ మద్దతు తెలియజేసిన అఖిలపక్షానికి ప్రజా సంఘాలకు ప్రత్యేక ధన్యవాదాలు

### హుజూర్నగర్ జెఏసి కన్వీనర్ ధూళిపాల శ్రీనివాస్



హుజూర్ నగర్ అక్టోబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించేంతవరకు బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పక్షాల మద్దతు ఉద్యమాన్ని ముందు కొనసాగిస్తామని హుజూర్నగర్ జెఏసి కన్వీనర్ ధూళిపాల శ్రీనివాస్ అన్నారు. శనివారం బీసీలకు 42% రిజర్వేషన్ అంశంపై ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 9 హైకోర్టు స్టే విధించడానికి నిరసనగా, బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని షెడ్యూల్ 9 లో చేర్చాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు అన్ని రాజకీయ పక్షాలు మద్దతు తెలియజేస్తూ ఆ కార్యక్రమంలో భాగంగా హుజూర్నగర్ పట్టణం సంపూర్ణ బంద్ కు సహకరించిన అన్ని రాజకీయ పక్షాలకు కుల సంఘాలకు కార్మిక సంఘాలకు ఉద్యోగుల సంఘాలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో హుజూర్నగర్ పట్టణ వ్యాపార వర్గాల సంపూర్ణ సహకారంతో బందును జయప్రదం చేశామన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, సిపిఎం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సిపిఐ పట్టణ ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జక్కుల రమేష్, బీఎస్పీ పార్టీ నాయకులు వివిధ ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బీసీలు వెనుకబాటు గురయ్యారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కి బిల్లు పంపించిన దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం దురదృష్ట కరమని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని లేనియెడల బీసీల నుండి త్రీవ వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అజీజ్ పాషా, గల్లా వెంకటేశ్వర్లు, సుబ్బరాజ్, జక్కుల మల్లయ్య, సాముల శివారెడ్డి దొంగరి వెంకటేశ్వర్లు దొంతగాని శ్రీనివాస్, మన్సూర్ అలీ, , గూడెపు శీను, సైదా మేస్త్రి శాసనాల నాగ సైదులు, రామ్మూర్తి, ముషం సత్యనారాయణ, పుప్పాల రవికుమార్ నాగేశ్వరరావు, కోల మట్టయ్య, ఐ ఎన్ టి యు సి నాయకులు బెల్లంకొండ గురవయ్య మేళ్లచెరువు ముక్కంటి సిపిఐ నాయకులు కంబాల శ్రీనివాస్, సోమగారి కృష్ణ, సిపిఎం నాయకులు దుగ్గి బ్రహ్మం, యోనా , శీలం శ్రీను, పాశం నారాయణ, తంగేళ్ల వెంకట చంద్ర, గోకరాజు భిక్షం, రేపాకుల మురళి, వీరబాబు, వీరస్వామి, మాధవరావు, వెంకటరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నగేష్ రాథోడ్, ములకలపల్లి రాంబాబు కీతా రామారావు, చిలక రాజ్ అజయ్ కుమార్,, నరసయ్య నాగరాజు మల్లేపల్లి నరసింహారావు రామిశెట్టి మురళి ప్రసాద్ గోపి ,రాము కీతాకృష్ణ మోహన్ సుందరయ్య భూక్యా చంద్రమౌళి బానోతు సైదా అంజి సైదా హుస్సేన్ బెల్లంకొండ శ్రీను లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు బాలాజీ నాయక్, వెంకట్ రామ్ నాయక్, బీఎస్పీ పార్టీ జిల్లా ఇన్చార్జి కొండమీద నరసింహారావు, అమరవరపు వెంకటేశ్వర్లు, సతీష్ , మద్దూరి సైదులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు,మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్ , ప్రధాన కార్యదర్శి యరగని గురుస్వామి గౌడ్ గ్రామ అధ్యక్షులు ఓరుగంటి మధు, కాలువ వెంకటేశ్వరరావు, వార్డు అధ్యక్షులు గంజి శివ,కర్ణ కృష్ణ, శెట్టి శ్రీనివాస్, కొత్తూరి బ్రహ్మాచారి, బండి నాగేశ్వరరావు,కొట్టు శేఖర్ , మేకల సైదయ్య, బీసీ మహిళ నాయకురాలు అచ్చమ్మ,వివిధకుల సంఘాల నాయకులు , కార్మిక సంఘాల నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఐపీఎస్ పాఠశాలలో రంగుల మేళవింపుతో దీపావళి సంబరాలు



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్-18 వాయిస్ టుడే: సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు నూతన వస్త్ర వేషధారణలో రంగవల్లులతో అందంగా అలంకరించి దీపాలు వెలిగించారు.వేడుకలలో పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ పాల్గొని, విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపావళి చెడుపై మంచి గెలిచిన సంకేతమని, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకని,పటాకులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..




## కన్నీళ్లను తుడిచిన కంటికి అంతిమ వీడ్కోలు

### ఉద్వేగ భరితంగా సాగిన ఉద్యమకారుని అంతిమయాత్ర

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 19 హుస్నాబాద్ నియోజకవర్గం : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో కోహెడ మండలం తీగలకుంటపల్లికి చెందిన మావోయిస్టు నేత ఖాతా రామచంద్రారెడ్డి గత 22 రోజుల కింద సెప్టెంబర్ 22న చత్తీస్గడ్ అంబుజ్ మూడ్ లో జరిగిన ఎన్కౌంటర్లో రామచంద్రారెడ్డి మరణించారనిఅయితే ఇది బూటకపు ఎన్కౌంటర్ కావాలని కాల్స్ చంపారని కుటుంబ సభ్యులు ఆరోపించి రీ పోస్టుమార్టం కోరారు దీంతో హైకోర్టులో సుప్రీంకోర్టులో విచారణ జాప్యం కారణంగా 26 రోజుల తర్వాత మృతదేహం తీగలకుంటపల్లికి చేరుకుంది ఈరోజు సన్నిహితులు బంధువుల మధ్య తీగలకుంటపల్లిలో ఘనంగా అంతిమ సంస్కారాలు నిర్వహించడం జరిగింది. మావోయిస్టు నేత ఖాతా రామచంద్ర రెడ్డి మరణంతో తీగలకుంటపల్లిలో విషాద ఛాయలు అలుముకున్నాయి



## పత్రికా స్వేచ్ఛకు ఆటంకాలు పెట్టడం సరికాదు

కృష్ణా జిల్లా గన్నవరం: పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా ప్రభుత్వం సాక్షి ఎడిటర్, విలేకర్లపై అక్రమ పోలీస్ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద జర్నలిస్టులు నిరసన తెలియజేశారు. అనంతరం తహసీల్దార్ కే వెంకటశివయ్యను కలిసి అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రభుత్వం సాక్షి పత్రికపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. ప్రభుత్వం తప్పులను, లోటుపాట్లను ప్రశ్నిస్తున్నారనే అక్కసుతో 15 నెలలు కాలంలో 14 కేసులు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ చర్యలు పత్రికా స్వేచ్ఛను కాలరాసే విధంగా ఉన్నాయని చెప్పారు. నకిలీ మద్యంపై వార్తలు ప్రచురించాలని సాక్షి ఎడిటర్, విలేకర్లపై కేసులు నమోదు చేసి విచారణ పేరుతో పోలీసులు వేధించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అక్రమ కేసులను ఉపసహంచుకోవాలని డిమాండ్ చేశారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు కలపాల కరుణాకర్, రామెళ్ళ శివరాంబాబు, నిడమర్తి దావీదు, వల్లూరి శ్రావణ్ కుమార్, చాగంటిపాటి మురళీ, కొడాలి ప్రేమ్ చంద్, కొమరవల్లి మురళి, వినోద్, రాజేష్, కిరణ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## సుల్తానాబాద్ మండలానికి నూతన వ్యవసాయ అధికారిగా పైడితల్లి బాధ్యతలు స్వీకరణ

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా అక్టోబర్-18 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండల నూతన వ్యవసాయ అధికారిగా పైడితల్లి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కాట్నపల్లి రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏడీఏ శ్రీనాథ్ ఆధ్వర్యంలోమండల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ డీలర్లు స్వాగతం పలుకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఏవో పైడితల్లి మాట్లాడుతూ రైతులకు ఏ సమస్య వచ్చిన వెంటనే సంప్రదించాలని కోరారు. రైతు బంధు, రైతు భీమ వంటి వాటికి ఇంక ఎవరైన దరఖాస్తులు చేసుకొని వారు ఉంటే వ్యవసాయ కార్యాలయంలోకి దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ డీలర్ల సంఘం అధ్యక్షుడు మట్ట శ్రీనివాస్ రెడ్డి, గట్ల మల్లారెడ్డి, తిరుపతి రావు, రవీందర్ రావు, సిరిపురం రమేష్‌తో పాటు పలువురు డీలర్లు పాల్గొన్నారు..



# బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రాజకీయ రిజర్వేషన్లు కల్పించాల్సిందే

**రిజర్వేషన్ అమలు విధానంలో తమిళనాడుకు ఒక న్యాయం తెలంగాణకు ఒక న్యాయమా?**

**కోర్టుల ద్వారా కేసులు వేసి సాంకేతికంగా బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమంటే బీసీల నోటికాడి బుక్కను లాగేయడమే**

**బిసి రిజర్వేషన్లను జనాభాకు అనుగుణంగా పెంచి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలి**

**న్యాయం చేసే స్థానంలో అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం మద్దతు ప్రకటించడం కాదు పార్లమెంట్లో చట్టం తేవాలి**

**రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల డిమాండ్**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 18: కొత్తగూడెం స్వతంత్ర భారతదేశంలో విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో నష్టపోయిన బీసీ సమాజానికి న్యాయం దక్కాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని అలాగే బిసి రిజర్వేషన్లను జనాభాకు అనుగుణంగా పెంచి రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ లో చేర్చి, పార్లమెంట్లో చట్టం చేసి బీసీలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు కాంగ్రెస్ పార్టీ పరంగా సంపూర్ణంగా మద్దతు ప్రకటించి, బంధు విజయవంతం కోసం కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద ధర్నా, ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా బీసీలకు న్యాయం చేయాలని నిర్వహించిన నిరసన ధర్నాకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, కోనేరు చిన్ని (సత్యనారాయణ) తూము చౌదరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ మాట్లాడుతూ.. రిజర్వేషన్ అమలు విధానంలో తమిళనాడుకు ఒక న్యాయం తెలంగాణకు ఒక న్యాయమా ? అని ప్రశ్నించారు. జనాభా పెరిగిన దృశ్య దేశం మొత్తం ఒకే విధానాన్ని కొనసాగించి 50% రిజర్వేషన్ల నిబంధనను తొలగించి జనాభా నిష్పత్తి ప్రకారమే రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. కోర్టుల ద్వారా కేసులు వేసి సాంకేతికంగా బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమంటే బీసీల నోటికాడి బుక్కను లాక్కోవడమేనని మండిపడ్డారు. న్యాయం చేయాల్సిన స్థానంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం మద్దతు ప్రకటించడం కాదు, న్యాయపరమైన సాంకేతిక అడ్డంకులు తొలిగేలా, సమస్యకు పరిష్కారం చూపేలా పార్లమెంట్లో చట్టం చేసి తమ చిత్తశుద్ధిని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. అగ్రకుల రిజర్వేషన్ల కల్పనప్పుడే 50% రిజర్వేషన్ల నిబంధన దాటిపోయిందని, వాటికి రాని అడ్డంకి బీసీలకు ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. అగ్రకుల పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించేటప్పుడు ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాలు స్వాగతించాయని, 7% జనాబే ఉన్న జనాభాకు, పేదరికంకి మించి రిజర్వేషన్లు అనుభవిస్తున్నప్పుడు బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం 50% రిజర్వేషన్లు రావాలని, ఐనా కూడా ఇప్పుడూ కల్పించే 42% రిజర్వేషన్లకు కూడా అడ్డంకులు కల్పించడం న్యాయం కాదని మండిపడ్డారు. ఎస్సీ ఎస్టీ సంఘాలను, పీడిత వర్గాలనంతా ఏకం చేసి 42% రాజకీయ రిజర్వేషన్లు సాధించేంత వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, టెలికాం బోర్డు సభ్యులు బోదాసు కనకరాజు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం, సోసైటీ చైర్మన్ హనుమంత్ రావు, కాంగ్రెస్ నాయకులు గిడ్ల పరంజ్యోతి, బాల పాసి, ఏనుగుల కృష్ణార్జున రావ్, కున్సోత్ కిషన్, అచ్చా నాగరాజు, మైనారిటీ నాయకులు ఎండి గౌస్ పాషా, ఆఫ్సర్ ఖాన్, యూత్ కాంగ్రెస్ శ్రేణులు పాల సత్యనారాయణ రెడ్డి, రామ్మూర్తి, పురుషోత్తం, మహిళా నాయకులు హైమావతి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.



## నాగార్జునసాగర్‌లో బీసీ బంద్ విజయవంతం

### అఖిల పక్షా రాజకీయ పార్టీ నాయకులు బంద్‌కు మద్దతు
### బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్

నాగార్జునసాగర్ అక్టోబర్ 18 వాయిస్ టుడే ప్రతినిధి: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల నాయకుల బంద్ పిలుపులో భాగంగా శనివారం నాగార్జున సాగర్ నందికొండ పట్టణంలో అఖిలపక్ష రాజకీయ నాయకుల సంపూర్ణ బంద్ విజయవంతంగా కొనసాగింది. నందికొండ మున్సిపాలిటీ పరిధిలో హిల్ కాలనీ పైలాన్ కాలనీలలో ప్రశాంతంగా జరిగింది,బీసీ జేఏసీ మరియు అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో స్థానిక నాట్కో ట్రస్ట్ ను వ్యాపార సంస్థలు ప్రభుత్వ సంస్థలు విద్యాసంస్థలు బ్యాంకులు అన్నీ బంద్ చేసరు అనంతరం ఇందిరాగాంధీ సర్కిల్ నందు ధర్నా రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ వచ్చేవరకు ఈ పోరాటం ఆగదు అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి బీసీలకు రిజర్వేషన్ అమలయ్యే విధంగా చూడాలని కోరారు,ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ అఖిలపక్ష నాయకులు హీరే కార్ రమేష్ జి,భూష రాజుల కృష్ణయ్య. మాయకోటి శంకర్.మంజుల జనార్ధన్నా యకులు.శ్రీనివాస్ సత్యనారాయణ ఉక్కు.ఆర్ ఎల్ ప్రసాదు.శ్రీనివాస చారి.వెంకన్న ముదిరాజు చంద్రయ్య యాదవ్.దుర్గయ్య.రామకృష్ణారెడ్డి. వల్లపూర్ నాగర్జున.హరి చందు,ఆదాస్ విక్రమ్ నాయకులు రామదాసు.జిటి రాజు. తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ప్రాంతీయ వైద్యశాలలో మరో అరుదైన శస్త్ర చికిత్స

వాయిస్ టుడేబీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 18: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో ఒక అరుదైన ప్లాస్టిక్ సర్జరీ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. ఆర్థో వైద్యుడు డాక్టర్ అనిల్ ఆధ్వర్యంలో నరసింహ చారి అనే వ్యక్తి కాలి గాయానికి చర్మం పాడవడంతో అతని శరీరం నుండే చర్మాన్ని తీసి అతికించారు. ఈ ఆపరేషన్ ను సూపరి%శీ%డెంట్ డాక్టర్ పెంచలయ్య ప్రోత్సాహంతో, మత్తు వైద్యులు డాక్టర్ తిరుపతి సహకారంతో పూర్తి చేశారు. గత 24 గంటల్లో మొత్తం 20 ఆపరేషన్లు జరిగాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలు ఆసుపత్రి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఉన్నత వైద్య అధికారులు తెలిపారు.

## బోర్డు ఉల్టా పల్టా , ప్రజలకు తెలిసేది ఎలా?

రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలో రోడ్డు రవాణా శాఖ అధికారులు ఏర్పాటు చేసిన వీరాపూర్ గ్రామాన్ని సూచించే బోర్డు వెనక సైడ్ రోడ్డుకు ముందు సైడ్ ఇండ్ల వైపు పెట్టడంతో రోడ్డుపై వెళ్లే ప్రజలకు వాహనదారులకు ఆ బోర్డ్ ఏంటో ఎవరికి తెలియని పరిస్థితి దాపురించింది. ప్రజలకు సమాచారం కోసం ఏర్పాటుచేసిన సూచిక బోర్ట్ వెనక్కు పెట్టడం పట్ల రోడ్డు రవాణా శాఖ తదితర శాఖల అధికారులు నిర్లక్ష్యం అర్థమవుతుంది. తక్షణమే సరిగ్గా సూచిక బోర్ట్ ఏర్పాటు చెయ్యాలని ప్రజాలు డిమాండ్ చేస్తున్నారు.



# సుల్తానాబాద్ మండలంలో బీసీ బంద్‌కు విస్తృత స్పందన

## ర్యాలీలు, రాస్తారోకోతో మార్మోగిన నినాదాలు

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్-18 వాయిస్ టుడే: బీసీలకు నలభై రెండు శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ, బీసీలకు రాజ్యాధికారం కావాలని ఇచ్చిన పిలుపులో భాగంగా బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, అఖిల పక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ మండలంలో విజయవంతమైంది.యాభై ఆరు శాతం ఉన్న బీసీలకు చట్టసభలతో పాటు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు నలభై రెండు శాతం కల్పించాలని ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమంలో భాగంగా శనివారం మండలంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, టిడిపి, బహుజన సమాజ్ పార్టీలతోపాటు అన్ని కుల సంఘాల నాయకులు బందు లో పాల్గొన్నారు. ఉదయం నుండి పట్టణంలో కలియ తిరిగిన అఖిలపక్షం నేతలు వ్యాపార వాణిజ్య సముదాయాలతో పాటు సినిమా హాల్ పాఠశాలలను మూయించి వేశారు. పట్టణంలో ర్యాలీగా తిరిగిన అనంతరం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నేతలు మాట్లాడుతూ, అత్యధికంగా ఉన్న బీసీలకు రాజ్యాధికారం రావాలని పెద్ద ఎత్తున ఎగిసిపడుతున్న ఉద్యమానికి బీసీ లందరూ మద్దతుగా నిలవాలని బీసీల ఐక్యతను సాధించేంతవరకు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని రానున్న రోజుల్లో బీసీలు రాజ్యాధికారం చేపట్టే దిశగా అడుగులు వేయాలన్నారు. నలభై రెండు శాతం ఖచ్చితంగా అమలు చేసి తీరే విధంగా ఉద్యమించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తాజా మాజీ ప్రజా ప్రతినిధులతో పాటు అఖిలపక్షం నేతలు పాల్గొనగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ .సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై శ్రావణ్ కుమార్ భారీ బందోబస్తు నిర్వహించారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 19 అక్టోబరు 2025



# రాయికల్‌లో బంద్ ప్రశాంతం

రాయికల్ (వాయిస్ టుడే) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా శనివారం రాయికల్ పట్టణంలో స్వచ్ఛందంగా వ్యాపారులు బందును పాటించారు ఇట్టి బంధు కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు పాల్గొని స్వచ్ఛందంగా బందును పాటించగలరని బీసీ సంఘ నాయకులు అన్ని పార్టీల నాయకులతో కలిసి బైక్ ర్యాలీతో పట్టణంలోని అన్నీ కూడాలలో బీసీల యొక్క 42% స్వచ్ఛందంగా బంద్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు

ఈ కార్యక్రమంలో బీసీ సంఘ అధ్యక్షులు సమల్ల సతీష్, ప్రధాన కార్యదర్శి ఇమ్మడి విజయ్ , బీసీ బీసీ జేఏసీ నాయకులు అన్ని పార్టీ ల ప్రజా ప్రతినిధులు. మాజీ కౌన్సిలర్లు, విద బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.

# జంగాను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించాలి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీరటి సాయిరాజ్

## ఏఐసిసి అబ్జర్వర్ కు కార్యకర్తల, అభిమానుల వినతి



కాజీపేట, వాయిస్ టుడే: తెలంగాణ ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డిని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జంగా అభిమానులు ఏఐసిసి అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ ను కోరారు కాజీపేట పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నీరటి సాయిరాజ్ జంగా రాఘవరెడ్డిని హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా నియమించాలని బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ అబ్జర్వర్ ను కలిసి అందజేశారు ఈ సందర్భంగా సాయి రాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగా రాఘవ రెడ్డి గత35 సంవత్సరాలు నుండి కాంగ్రెస్ పార్టీ సేవ చేసుకుంటూ ఉమ్మడి వరంగల్ జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ గా సేవలందించి 2016 టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్ లలో ముగ్గురు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించుకున్నారని తెలిపారు. పార్టీ ఆదేశాలమేరకు 2018 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మీద 98000 ఓట్లు సాధించారని తెలిపారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం ఆయనను జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమించిందని, జనగాం జిల్లా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో జనగామ మున్సిపాలిటీ ఎలక్షన్ లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను పదిమందిని కౌన్సిలర్లుగా తన సొంత ఖర్చులతో గెలిపించుకున్నారన్నారు. 2021 లో జరిగిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్ లలో కాజీపేటలో ఇద్దరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను కార్పొరేటర్లుగా గెలిపించారని, అలాగే 2023 లో జరిగిన అసెంబ్లీ ఎలక్షన్లలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో పార్టీ టికెట్ ఇచ్చిన అభ్యర్థికి మద్దతుగా నిలబడి వారి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు బాటలో ముందు నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా జంగా అభిమానులు,కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు,సర్పంచులు,ఎంపీటీసీలు,పార్టీ కార్యకర్తలు జంగా రాఘవ రెడ్డి కి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నియమించాలని కోరుకుంటున్నారని సాయిరాజ్ తెలియజేశారు.



# విద్యార్థుల సంక్షేమానికి నిరంతరం కృషి

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 18 :పాఠశాల విద్యార్థులకి నిరంతరం కృషిచేయ నున్నట్లు కొదురుపాక గ్రామానికి చెందిన మహిళా న్యాయమూర్తి తల్లిదండ్రులైన తాడిగొప్పుల మురళి ం విజయ దంపతులు చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొదురుపాక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా వారు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను అందించారు. ఈ సందర్భంగా ఆ దంపతులు వాటర్ ప్లాంట్ ను గ్రామస్తులతో కలసి ప్రారంభించారు. అనంతరం ఆ దంపతులు మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమానికి తన కూతురు న్యాయమూర్తి మా కుటుంబం ఇప్పటికీ పని చేస్తానని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి శ్రీనివాస్, ఎంఈఓ శ్రవణ్ కుమార్, హెచ్ఎం రవి సురేందర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పోస్టుమాన్ సిబ్బందికి జాగృతి పత్రిక ఆత్మీయ సన్మానం

కరీంనగర్,అక్టోబర్ 18(వాయిస్ టుడే): జాగృతి తెలుగు జాతీయవాద వార పత్రిక ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రధాన తపాల కార్యాలయంలో పోస్టుమాన్ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాగృతి పత్రిక బాధ్యులు, కార్యక్రమానిర్వాకులు మాట్లాడుతూ దేశ సేవలో ప్రతి వృత్తి ఒక సాధనమని, పోస్టుమాన్ సేవలు సమాజానికి అతి సమీపంగా ఉండే సేవలని తెలిపారు. జాగృతి పత్రికను సకాలంలో చందాదారులకు చేరవేయడంలో పోస్టుమాన్‌లు చూపిస్తున్న కర్తవ్య నిబద్ధత, సమయపాలన ప్రశంసనీయమన్నారు. గత రెండేళ్లుగా జాగృతి పత్రిక ఆధ్వర్యంలో తపాల సిబ్బందికి సేవా గౌరవం కొనసాగుతోందనీ,వివిధ సందర్భాల్లో పోస్టుమాన్‌లకు రెయిన్‌కోట్లు,వాటర్ బాటిల్స్, గొడుగులు,టవల్స్ వంటి అవసరమైన వస్తువులు అందజేసి,వారి సేవలకు గౌరవం తెలుపుతున్నామని చెప్పారు. గత 77 సంవత్సరాల నుండి నిర్విరామంగా కొనసాగుతున్న జాగృతి పత్రిక ద్వారా అసలైన సమాచారాన్ని సమాజానికి అందించడంలో పోస్ట్ మెన్ ల భాగస్వామ్యం ఎప్పటికీ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్ట్మాస్టర్ తిరుపతి,విభాగ వ్యవస్థ ప్రముఖ్ దావులూరి మురలీధర్,జిల్లా ప్రచార ప్రముఖ్ శ్రీనివాస్,ఓదెల మల్లికార్జున్,బట్టు వెంకటేష్,భూమ్ రావు,ఓరుగంటి విష్ణు,బాబురావు ,పోస్ట్ మెన్ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్న సుడా చైర్మన్

## ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న మిగిలిన అర్హులకు కూడా ఇండ్లు మంజూరు చేస్తాం : సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వెల్లడి

కరీంనగర్ రూరల్,అక్టోబర్ 18 (వాయిస్ టుడే): కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారుల భూమి పూజలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నదని పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో మోసం మాటల గారడి తప్ప వేరే ఏమీ లేదని విమర్శించారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొని మిగిలిపోయిన అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి,మండల్ ప్రెసిడెంట్ కంరెడ్డి రాంరెడ్డి,గాజుల అంజయ్య, మీసాల సాయిలు, బుర్ర హరీష్ గౌడ్, పాలకుర్తి లక్ష్మన్గౌడ్,కాశిపాక మురళి కృష్ణ,గాజుల శివ,శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

## స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను అడ్డుకున్న కాంగ్రెస్

## కాజీపేటలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బంద్



కాజీపేట, వాయిస్ టుడే: బీసీ రిజర్వేషన్ల పేరుతో ఆర్డినెన్స్‌లు, జీవోలు, కోర్టులు, ఢిల్లీలో ధర్నాలు పేరుతో బీసీ సమాజాన్ని కాంగ్రెస్ మోసం చేసిందని 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు అన్నారు. రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు కాజీపేటలో బీఆర్ఎస్ పార్టీ నేతలు బంద్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సంకు నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలను మోసం చేసిందని మండిపడ్డారు. ఏడాదికి 20 వేల కోట్లు నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి రెండు ఏళ్లు గడుస్తున్న అతీగతి లేదని.. ఇప్పుడు 42 శాతం రిజర్వేషన్ పేరుతో మరో మోసానికి తెరలేపిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ సర్కారు ఉద్దేశపూర్వకంగానే తెలంగాణ బీసీ సమాజాన్ని మోసం చేస్తోందని, బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని, బీసీలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని అన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కాజీపేటలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నార్లగిరి రమేష్,సిరిమల్ల దశరథం,సుంచు కృష్ణ,బెదరకోట రంజిత్,తేలు సారంగపాణి,బసవ యాదగిరి,మహిమూద్,దువ్వ కనకరాజు,పాలడుగుల శివ,కుమ్మరి కోటిలింగం,దువ్వ నరేష్,తోట నాగేష్,రాబర్ట్,రేవంత్,మైలారం శంకర్,సునంద్,యాకూబ్,బండి చందర్,పాము రాజేష్,బాచి,రామస్వామి,సుబ్బు, బిక్షపతి,రాజేందర్,శీను,హుస్సేన్ భాయ్,చారి,రాకేష్,పావని తదితరులు పాల్గొన్నారు.



# పైలాన్ కాలనీ బిసి బంద్ కార్యక్రమం

నాగార్జునసాగర్ అక్టోబర్ 18 వాయిస్ టుడే ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బీసీ బంద్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని నిర్వహిస్తున్న బంద్ లో భాగంగా వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూసివేయడమైనది ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ అధ్యక్షులు జగ్గన్న, పగడాల నాగరాజు. కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దీకొండవేణు, సలీమ్ పాషా, రఘు నందన్, ఆంజనేయులు, చంద్రకాంత్ నరసింహ నగేష్ నాగరాజు పాల్గొన్నారు.



# బీసీ సంఘాల బంద్‌కు బిజెపి మద్దతు

## బీసీలను మోసం చేసిన కాంగ్రెస్.

## బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు

కరీంనగర్,అక్టోబర్ 18(వాయిస్ టుడే): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాలు చేపట్టిన బంద్ కార్యక్రమానికి బిజెపి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా బీజేపీ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చలేని కాంగ్రెస్ తీరును నిరసిస్తూ బంద్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా 42 శాతం రిజర్వేషన్ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలను మోసం చేసిందన్నారు. దశాబ్ద కాలం దేశాన్ని రాష్ట్రాన్ని ఏలిన కాంగ్రెస్ ఆనాడు బీసీలకు రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వలేకపోయిందని ఆయన ప్రశ్నించారు. నేడు రిజర్వేషన్ల అంశంతో బిజెపి పై బురద జల్లడానికి, పనికిమాలిన రాజకీయాలు చేస్తుందని ఆయన ఫైర్ అయ్యారు. బీసీలకు ప్రస్తుతం చట్టబద్ధంగా ఉన్న 27 శాతం ను 42 శాతం చేస్తామని ఆచరణ సాధ్యం కానీ,అమలుకు నోచుకోని హామీని కాంగ్రెస్ ఇచ్చి బీసీలను మభ్యపెట్టి మోసం చేసిందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీని నెరవేర్చే ఆలోచన కంటే,రాజకీయాలనే నమ్ముకుందని ఆ దిశలోనే ఓ వర్గానికి మేలు చేసి,బీసీలకు అన్యాయం చేసే విధంగా రిజర్వేషన్లపై రాజకీయ నాటకాలు మొదలుపెట్టిందని ఆయన మండిపడ్డారు. శాస్త్రీయత లేని కులగనన సర్వే చేపట్టి చేతులు దులుపుకొని,అసంబద్ధమైన దస్త్రున్ని గవర్నర్ కు పంపి 42 రిజర్వేషన్ నుండి తప్పించికోవడానికి ప్రయత్నం చేసిందన్నారు. రాష్ట్రంలో హైకోర్టు, జాతీయ స్థాయిలో సుప్రీం కోర్టులు సైతం రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పు పట్టిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు రావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ది కపట నాటకమేనని ఆయన విమర్శించారు.



# డిసిసి అధ్యక్షుని ఎన్నిక అందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాత జరుగుతుంది

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

కరీంనగర్,అక్టోబర్ 18(వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి ఎన్నికపై జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎఐసిసి అబ్జర్వర్ కర్ణాటక రాష్ట్ర హంగళ్ నియోజకవర్గ శాసనసభ్యులు మానే శ్రీనివాస్,ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మరియు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ,చొప్పదండి ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం,అత్రం సుగుణ, మ్యాడమ్ బాలకృష్ణ, గ్రంథాలయం చైర్మన్ సత్తు మల్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడి ఎంపిక విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధుల అభిప్రాయం తీసుకున్న తర్వాతే ఎంపిక ఉంటుందన్నారు.

# బీసీ బంద్ కు కరీంనగర్ జిల్లా గౌడ కల్లు గీత వృత్తి దారుల సంఘం సంపూర్ణ మద్దత్తు

కరీంనగర్ రూరల్,అక్టోబర్ 18(వాయిస్ టుడే):స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై తలపెట్టిన "బీసీ బంద్" కు కరీంనగర్ జిల్లా గౌడ కల్లు గీత వృత్తి దారుల సంఘం సంపూర్ణ మద్దతు తెలిపింది. జిల్లా అధ్యక్షులు మల్యాల రాజా గౌడ్ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలంలోని ఆరు గ్రామాలలో పాల్గొని బంద్ కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలోగౌడ సంఘం జిల్లా నాయకులు దుర్గం అంజయ్య గౌడ్,పంజాల స్వామి గౌడ్, కోడూరి శ్రీనివాస్ గౌడ్,అముదగోని శ్రీనివాస్ గౌడ్,ఆరె మల్లేశం గౌడ్,బత్తిని గణేష్ గౌడ్ మండల కమిటీల అధ్యక్షులు, గ్రామ సంఘాల అధ్యక్షులు, మరియు మహిళా సంఘాల నాయకురాళ్లు పాల్గొన్నారు.

